www.toliadugudaily.com
www.epaper.toliadugudaily.com

# తొలిఅడుగు

తెలుగు దిన పత్రిక

### సమ్మర్ సెలవు దినాలలో

## కార్పొరేట్ కళాశాల కర్కషత్వం



4

హైదరాబాద్ | సంపుటి : 01 | సంచిక : 147 | ఆదివారం | 13 - 04 - 2025 | ఎడిటర్ : పి. జయరాం | పేజీలు : 8 | వెల : 4

# వక్ఫ్ చట్టం అమలు చేయం

తొలిఅడుగు, కోల్‌కతా : కేంద్ర ప్రభుత్వం ఆమోదించిన నూతన వక్ఫ్ చట్టాన్ని పశ్చిమబెంగాల్‌లో అమలు చేసే ప్రసక్తే లేదని ముఖ్యమంత్రి మమతా బెనర్జీ మరోసారి స్పష్టం చేశారు. ప్రజలు ప్రశాంతంగా ఉండాలని, ఎలాంటి ఆందోళనలు, అల్లర్లకు పాల్పడవద్దని, అల్లర్లను ప్రోత్సహించవద్దని పిలుపునిచ్చారు. వక్ఫ్ సవరణ చట్టానికి వ్యతిరేకంగా పశ్చిమబెంగాల్‌లోని ముర్షిదాబాద్‌లో శు



2

## నిర్ణయానికి 3 నెలలు గడువు



తొలిఅడుగు, న్యూఢిల్లీ : రాష్ట్ర గవర్నర్లు పంపే బిల్లులపై రాష్ట్రపతికి నిర్దిష్ట టైమ్‌లైన్ విధిస్తూ సుప్రీంకోర్టు సంచలన తీర్పునిచ్చింది. గవర్నర్లు

2



### పరీక్షల్లో తప్పానని ఇంటర్

## విద్యార్థి ఆత్మహత్య

2

తొలిఅడుగు, విశాఖపట్నం : చదువంటే ఉద్యోగం తెచ్చిపెట్టే సాధనం మాత్రమే. జీవితంలో ఎదిగి ఉన్నతంగా జీవించి కుటుంబసభ్యులను మంచిగా

# వనజీవి రామయ్య ఇక లేరు..!



స్వచ్ఛమైన గాలి, కాయ గింజలు, చివరకు నెలకొరిగాక వంటచెరుకు అందించే చెట్టును బతికేట్టు చేయటమే లక్ష్యంగా పెట్టుకున్నారు. మొక్కల ప్రేమికుడు, నిత్యకృషీవలుడైన డాక్టర్ రామయ్య దశాబ్దాల వన దీక్షను గుర్తించిన ప్రభుత్వం 'పద్మశ్రీ' తో గౌరవించింది.

- చెమ్మగిల్లిన అడవి.. వనజీవి రామయ్య ఇక లేడని మూగ రోదన
- రామయ్య ప్రస్థానం ఒంటరిగా మొదలైంది.

చేతిలో సంచి, మాసిన పంచె, తలచుట్టూ చెట్లే ప్రాధాన్యం చెప్పే కవచం..

తొలిఅడుగు, హైదరాబాద్ : పద్మశ్రీ పురస్కార గ్రహీత వనజీవి దరిపల్లి రామయ్య(85) కన్నుమూశారు. శనివారం తెల్లవారుజామున గుండెపోటుతో ఆయన మృతి చెందారు. వనజీవి రామయ్య స్వగ్రామం ఖమ్మం జిల్లా రెడ్డిపల్లి. తన జీవిత కాలంలో కోటికి పైగా మొక్కలు నాటి ఆయన సరికొత్త చరిత్రను సృష్టించారు. 2017లో ఆయన పద్మశ్రీ పురస్కారం అందుకున్నారు. రోడ్ల పక్కన, పాఠశాలలు, ఆసుపత్రులు, దేవాలయాల్లో వనజీవి రామయ్య మొక్కలు నాటేవారు. వృక్షో రక్షతి రక్షితః అంటూ ఆయన నిత్యం ప్రచారం చేసేవారు. మొక్కల ప్రేమికుడు రామయ్య, ఇంటిపేరునే వనజీవిగా మార్చుకున్నారు. జీవితమంతా మొక్కలు నాటి పెంచారు. పద్మశ్రీ వనజీవి రామయ్య మృతి పట్ల సీఎం రేవంత్ రెడ్డి సంతాపం తెలిపారు. ప్రకృతి పర్యావరణం లేనిదే మానవ మనుగడ లేదనే సిద్ధాంతాన్ని బలంగా నమ్మిన వ్యక్తి వనజీవిగా పేరుగాంచిన దరిపల్లి

2

## అక్రమ కట్టడాలు ఎక్కడున్నా కూల్చేసుడే



తొలిఅడుగు, హైదరాబాద్ : రాజేంద్రనగర్ మండలం హైదర్‌గూడ ఎర్రబోడ సర్వే నెంబర్. 7లోని ప్రభుత్వ భూమిలో 1200 గజాల స్థలాన్ని కొందరు ప్రైవేట్ వ్యక్తులు నకిలీ పత్రాలను సృష్టించి ప్రహరీతోపాటు గదిని నిర్మించడంతో శుక్రవారం రాజేంద్రనగర్ తహసీల్దార్ కార్యాలయం అధికారులు కూల్చివే శారు. వివరాలోకి వెళ్తే.. హైదర్‌గూడ సర్వే నెంబర్. 7లో ప్రభుత్వ భూమి

2

### సోనియా, రాహుల్‌కు

## ఈడీ నోటీసులు



తొలిఅడుగు, న్యూఢిల్లీ : నేషనల్ హెరాల్డ్ పత్రికకు సంబంధించిన మనీలాండరింగ్ కేసులో మరో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ కేసు దర్యాప్తులో భాగంగా జప్తు చేసిన రూ.661 కోట్ల విలువైన స్థిరాస్తులను స్వాధీనం చేసుకునేందుకు తాజాగా ఈడీ నోటీసులు జారీ చేసింది. ఈ విషయాన్ని ఈడీనే ప్రకటించింది. ఈ మేరకు ఢిల్లీ, ముంబై, లక్నోల్లోని ఆస్తులపై నోటీసులు అతికించినట్లు

2

### బీఆర్ఎస్ నేతకు పరువునష్టం

## దావా నోటీసులు





తొలిఅడుగు, హైదరాబాద్ : బీఆర్ఎస్ నేత ఏనుగుల రాకేష్ రెడ్డికి టీజీపీఎస్సీ పరువునష్టం దావా నోటీసులు జారీ చేసింది. గ్రూప్ 1 ఫలితాల విషయంలో తమపై తప్పుడు ఆరో పణలు చేశారని గులాబీ నేతకు టీజీపీఎస్సీ ఈ మేరకు నోటీసులు ఇచ్చింది. వారం రోజుల్లో సమాధానం ఇచ్చి క్షమాపణలు చెప్పాలని టీజీపీఎస్సీ డిమాండ్ చేసింది. వారం రోజుల్లో సమాధానం చెప్పనట్లైతే పరువునష్టం కేసులు, ఇతర క్రిమినల్ కేసులు బుక్ చేస్తామని హెచ్చరించింది. తదుపరి టీజీపీఎస్సీపై రాకేష్ రెడ్డి ఎటువంటి ఆరోపణలు చేయొద్దని, సోషల్ మీడియాలో పోస్టులు పెట్టద్దని ఆంక్షలు విధించింది. గ్రూప్ 1 మెయిన్స్‌లోని అన్ని పేపర్లను రీ వాల్యుయేషన్ చేయాలని, వాల్యుయేషన్‌లో జరిగిన తప్పిదాలను ప్రభుత్వం సరిద్దాలని రాకేష్ రెడ్డి ఇటీవల పెట్టిన మీడియా సమావేశంలో డిమాండ్ చేశారు. గ్రూప్ 1లో తెలుగు మీడియం అభ్యర్థు లకు తీరని అన్యాయం జరిగిం దన్నారు. గ్రూప్ - 1 మెయిన్స్ రాసిన వారిలో 40 శాతం తెలుగు మీడియం అభ్యర్థులు ఉన్నారని.. కానీ వారిలో ఒక్కరు కూడా టాప్ ర్యాంకులో రాలేదని తెలిపారు. ఈ మెయిన్స్ పరీక్షలను 45 కేంద్రాల్లో నిర్వహిస్తే కేవలం రెండు కేంద్రాల్లోనే 72 మంది ఎలా ట్యాప్ ర్యాంక్‌లో నిలిచారో టీజీపీఎస్సీ చెప్పాలన్నారు. టీజీపీఎస్సీ ద్వారా తెలుగు మీడియంను చిన్న చూపు చూస్తున్నారని విమర్శించారు.

## ప్రవీణ్ పగడాల మృతిపై క్లారిటీ

తొలిఅడుగు, రాజమండ్రి, ఏప్రిల్ 12: పాస్టర్ ప్రవీణ్ పగడాల కేసుపై ఐజీ అశోక్ కుమార్ క్లారిటీ ఇచ్చారు. శనివారం ఐజీ మీడియాతో మాట్లాడుతూ.. ప్రవీణ్ పగడాల గత నెల 24న మృతి చెందారని తెలిపారు. టెక్నాలజీని ఉపయోగించుకొని కేసు దర్యాప్తు

2





## ఆందోళనలకు దిగుతున్న కాంగ్రెస్, ఎంఐఎం

**వక్ఫ్ కొత్త చట్టం దేశమంతటా కలకలం సృష్టిస్తోంది.**

తొలిఅడుగు, హైదరాబాద్ : తెలంగాణ రాష్ట్రంలో సైతం వక్ఫ్ చట్టానికి వ్యతిరేకంగా ఆందోళనలు మొదలయ్యాయి. కాంగ్రెస్ ముస్లిం నేతలు ఈ ఆందోళనలకు పిలుపునిచ్చారు. ఈ క్రమంలోనే ఈ రోజు సాయంత్రం ఆల్ ఇండియా ముస్లిం లాబోర్డు సమావేశం నిర్వహించనున్నట్టు సమాచారం. అయితే.. దేశంలోని కొన్ని విపక్షాలు వ్యతిరేకిస్తున్న ఈ బిల్లుపై గందరగోళ పరిస్థితులు నెలకొన్నాయి. కాగా, ఇప్పటికే






కేంద్ర హోం మంత్రి అమిత్ షా పార్లమెంటులో ఈ బిల్లు ఆవశ్యకతపై స్పష్టమైన వైఖరిని తెలియజేశారు. ఈ బిల్లు ముస్లింలకు వ్యతిరేకం కాదని అమిత్ షా

2

### ఏపీ ఇంటర్మీడియట్

## ఫలితాలు విడుదల



తొలిఅడుగు, అమరావతి : ఆంధ్రప్రదేశ్ ఇంటర్మీడియట్ ఫలితాలు విడుదలయ్యాయి. ఈరోజు ఉదయం 11 గంటలకు ఏపీ విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ ఈ ఫలితాలను విడుదల చేశారు. ఈ సంవత్సరం ఏపీ ఇంటర్ పరీక్షలు మార్చి 20వ

2

# వక్ఫ్ చట్టం అమలు చేయం


మొదటిపేజీ తరువాయి క్రవారం హింసాత్మక ఘటనలు చేటుచేసుకోవడంతో సామాజిక మాధ్యమం “ఎక్స్”లో రాష్ట్ర ప్రజలకు మమత తాజా సందేశం ఇచ్చారు. వక్ఫ్ చట్టం విషయంలో రాష్ట్ర ప్రభుత్వ వైఖరి చాలా స్పష్టంగా ఉంది. ఈ చట్టానికి మేము మద్దతీయడం లేదు. మన రాష్ట్రంలో ఈ చట్టం అమలు కాదు. ఇంక అల్లర్లు దేనికోసం?” అని మమతా బెనర్జీ ప్రశ్నించారు. అన్ని మతాల ప్రజలు ప్రశాంతంగా, సంయమనంతో ఉండాలని ఆమె కోరారు. మతం పేరుతో ఎలాంటి అనుచిత పనులకు పాల్పడవద్దని విజ్ఞప్తి చేశారు. ప్రతి ఒక్క ప్రాణం విలువైనదేనని, రాజకీయాల కోసం అల్లర్లను ప్రోత్సహించవద్దని, అల్లర్లు సృష్టించే వాళ్లు సమాజానికి హాని చేస్తున్నారనే విషయం గుర్తుంచుకోవాలని అన్నారు. కేంద్ర ప్రభుత్వం చట్టం చేసిందని, దీనిపై ప్రజలకు సమాధానం చెప్పాల్సింది కూడా కేంద్రమేనని మమత అన్నారు. అల్లర్లను రెచ్చగొట్టేవారెవరైనా వారిపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుంటుందని హెచ్చరించారు. కొన్ని పార్టీలు స్వార్థ రాజకీయాల ప్రయోజనాల కోసం మతాన్ని దుర్వినియోగం చేస్తున్నాయని, వారి వలలో పడవద్దని కోరారు. కాగా, సుప్రీంకోర్టు తీర్పు అమలు చేసేది లేదని, తీర్పును ఉల్లంఘించినందుకు జైలుకు తనను పంపవచ్చని, అయినా వెనక్కి తగ్గది లేదని మమతా బెనర్జీ ఇటీవల స్పష్టం చేశారు. వక్ఫ్ చట్టానికి వ్యతిరేకంగా ముర్షిదాబాద్‌లో శుక్రవారం జరిగిన నిరసనలు కట్టుతప్పాయి. ఆందోళనకారులు మూడు గంటలసేపు విధ్వంసకాండకు దిగారు. పోలీసులు అక్కడకు చేరుకునే లోపే పలు దుకాణాలను లూటీ చేశారు. కొన్నింటిని ధ్వంసం చేసి నిప్పుపెట్టారు.

# నిర్ణయానికి 3 నెలలు గడువు

మొదటిపేజీ తరువాయి పంపే బిల్లులపై రాష్ట్రపతి 3 నెలల్లోగా నిర్ణయం తీసుకోవాల్సిందేనని అత్యున్నత న్యాయస్థానం స్పష్టం చేసింది. తమిళనాడుకు అసెంబ్లీ ఆమోదించిన 10 బిల్లులను రాష్ట్ర గవర్నర్ ఆర్ఎన్ రవి ఆపి ఉంచడంపై నాలుగు రోజుల క్రితం సుప్రీంకోర్టు ఆగ్రహం వ్యక్తం చేంది. ఇది రాజ్యాంగ విరుద్ధమని పేర్కొంటూ ఆ బిల్లులకు క్లియరెన్స్ ఇచ్చింది. ఏదైనా బిల్లును రాష్ట్రపతి ఆమోదం కోసం నిలిపి ఉంచాల్సి వస్తే గవర్నర్ తీసుకోవాల్సిన అత్యధిక గడువు నెలరోజులు మాత్రమేనని తీర్పు ఇచ్చింది. 415 పేజీలతో కూడిన పూర్తి తీర్పును శుక్రవారం రాత్రి 10.54 గంటలకు సుప్రీంకోర్టు వెబ్‌సైట్‌లో ఉంచారు. కాగా, గవర్నర్లు పంపే బిల్లుపై రాష్ట్రపతి మూడు నెలల్లోగా నిర్ణయం తీసుకోవాలని జస్టిస్ జేబీ పార్దీవాలా, జస్టిస్ ఆర్ మహదేవన్‌లో కూడిన ధర్మాసం తాజాగా తీర్పునిచ్చింది. ఏదైనా జాప్యం జరిగితే రాష్ట్రపతి భవన్ అందుకు కారణాలను రాష్ట్రాలకు వివరించాలని, నిర్దేశిత గడువులోగా రాష్ట్రపతి నుంచి స్పందన లేకుండా రాష్ట్ర ప్రభుత్వాలు మాండమస్ రిట్ పిటిషన్ దాఖలు చేయవచ్చని సుప్రీంకోర్టు సుచించింది.

రాజ్యాంగంలోని 200వ అధికారణ ప్రకారం మంత్రిమండలి సలహా సూచనల మేరకు గవర్నర్లు తప్పనిసరిగా వ్యవహరించాల్సి ఉంటుందని, రెండోసారి సమర్పించిన బిల్లును రాష్ట్రపతి ఆమోదం కోసం రిజర్వ్ చేసే అధికారం గవర్నర్లకు లేదని మార్చి 8న ఇచ్చిన తీర్పులో సుప్రీం ధర్మాసనం తెలిపింది. నిర్దిష గడువులోగా గవర్నర్ చర్య తీసుకోకుంటే గవర్నర్ చర్య జ్యుడిషియల్ స్క్రూటినీని ఎదుర్కోవలిసి వస్తుందని హెచ్చరించింది.

# అక్రమ కట్టడాలు ఎక్కడున్నా కూల్చేసుడే




ఇందులో స్థానికులు శ్రీ సప్తగిరి వేంకటేశ్వరస్వామి ఆలయం నిర్మించగా, మరి కొంత స్థలాన్ని విద్యుత్ సబ్‌స్టేషన్‌కు కేటాయించారు.

ఇదే ప్రాంతంలో హైదర్‌గూడ దళితులకు శ్మశానవాటిక కోసం స్థలం కావాలని అప్పట్లో టీడీపీ రాజేంద్రనగర్ మున్సిపాలిటీ అధ్యక్షుడిగా ఉన్న మాజీ ఎమ్మెల్యే కే ఎస్ రత్నం 1997లో రాజేంద్రనగర్ తహసీల్దార్ కార్యాలయం ముందు ధర్నా చేశారు. దళితుల శ్మశానవాటికకు స్థలం కేటాయించకపోతే ఒక దశలో ఆయన పెట్రోల్ పోసుకుని ఆత్మహత్య చేసుకుంటానని అధికారులను హెచ్చరించారు. దీంతో అదే రోజున రంగారెడ్డి కలెక్టర్ దళితుల శ్మశానవాటికకు ఎర్రబోడ సర్వే నెంబర్.7లో రెండెకరాల స్థలాన్ని కేటాయిస్తూ జీవో విడుదల చేశారు. అక్కడ శ్రీ సప్తగిరి వేంకటేశ్వర స్వామి ఆలయం ఉండడంతో శ్మశానవాటికగా ఆ స్థలాన్ని ఎవరూ ఉపయోగించలేదు. అదే స్థలానికి సమీపంలో ఉన్న 1200 గజాల స్థలాన్ని నకిలీ పత్రాలతో కొందరు వ్యక్తులు కబ్జా చేయడానికి ప్రయత్నిస్తుండగా స్థానికుల ఫిర్యాదు మేరకు తహసీల్దార్ బి.రాములు ఆధ్వర్యంలో తొలగించారు. రాజేంద్రనగర్ తహసీల్దార్ ప్రత్యేక చొరవ తీసుకుని ఎర్రబోడ భూములను కాపాడాలని ప్రజలు కోరుతున్నారు.

# ఏపీ ఇంటర్మీడియట్ ఫలితాలు విడుదల

మొదటిపేజీ తరువాయి తేదీన పూర్తయ్యాయి. పరీక్షలు ముగిసిన వెంటనే బోర్డు స్పాట్ వాల్యుయేషన్ ప్రక్రియను ప్రారంభించింది. ఫలితాలను త్వరగా ప్రకటించేందుకు అవసరమైన చర్యలు చేపట్టింది. మొత్తం 25 కేంద్రాల్లో మార్చి 17 నుంచి మూల్యాంకనం ప్రారంభమై, నాలుగు దశల్లో పూర్తయింది. కంప్యూటరీకరణ ప్రక్రియ కూడా సమర్థవంతంగా పూర్తవడంతో ఈ రోజు ఫలితాలను విడుదల చేశారు. మొదటి సంవత్సరం, రెండవ సంవత్సరం కలిపి 10 లక్షలకు పైగా విద్యార్థులు ఈ పరీక్షలకు హాజరయ్యారు.

# పరీక్షల్లో తప్పానని ఇంటర్ విద్యార్థి ఆత్మహత్య

మొదటిపేజీ తరువాయి చూసుకునేందుకు విద్య ఉపయోగపడుతుంది. అయితే చదువు లేకుండా కూడా ఎంతో మంది ఉన్నత శిఖరాలకు చేరుకుని ప్రపంచవ్యాప్తంగా పేరు ప్రఖ్యాతలు గడించారు. నచ్చిన రంగాల్లో అడుగుపెట్టి తమను వెక్కిరించిన వారిని సైతం తలదించుకునేలా చేశారు. పరీక్షల్లో ఫెయిల్ అయ్యామనో, అనుకున్న మార్కులు రాలేదనో జీవితాన్నే బలితీసుకోవాల్సిన అవసరం లేదు. చదువు అనేది జీవితంలో ఓ భాగం మాత్రమే. అందులో సక్సెస్ అవ్వకపోయినంత మాత్రాన జీవితమే వృథాగా భావించాల్సిన అవసరం లేదు. కష్టపడి చదివి మళ్లీ విజయం సాధించడమో లేదా నచ్చిన రంగం వైపు మళ్లడమో చేయాలి. అంతేకాని పరీక్షల్లో తప్పామని, నలుగురు ఏమనుకుంటారో అని ఆత్మనూన్యతా భావానికి గురికావొద్దు. నిండు ప్రాణాన్ని బలితీకోవద్దు. గోడకు కొట్టిన బంతిలా బలంగా తిరిగొచ్చి నువ్వేంటో చూపించాలి. విశాఖ జిల్లా తగరపువలస గ్రామం కొండపేటకు చెందిన జి.చరణ్ ఆత్మహత్య చేసుకున్నాడు. ఇంటర్ పరీక్షల్లో ఫెయిల్ అవ్వడంతో మనస్తాపం చెంది బలవన్మరణానికి పాల్పడ్డాడు. ఇవాళ(శనివారం) ఉదయం ఆంధ్రప్రదేశ్ ఇంటర్ పరీక్షలు విడుదలైన సంగతి తెలిసిందే. అందరు విద్యార్థుల లాగానే చరణ్ తన మార్కులను చూసుకున్నాడు. పరీక్షల్లో తప్పానని తెలుసుకుని తీవ్ర మనస్తాపానికి గురయ్యాడు. తల్లిదండ్రులకు విషయం చెప్పగా.. ఏం భయపడవద్దని, మళ్లీ పరీక్షలు రాయ్యొచ్చని ధైర్యం చెప్పారు. అనంతరం వారు పని మీద బయటకు వెళ్లగా చరణ్ కఠిన నిర్ణయం తీసుకున్నాడు. తీవ్ర ఆవేదనకు గురైన చరణ్ ఫ్యాన్‌కి ఉరివేసుకున్నాడు. గమనించిన స్థానికులు, కుటుంబసభ్యులు యువకుడిని కాపాడే ప్రయత్నం చేశారు. కొనఊపిరితో ఉన్న చరణ్‌ను హుటాహుటిన ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. పరీక్షించిన వైద్యులు అతను అప్పటికే మృతిచెందినట్లు తెలిపారు. విషయం తెలుసుకున్న యువకుడి తల్లిదండ్రులు గుండెలు పగిలేలా రోదిస్తున్నారు. కష్టపడి కన్నీపెంచిన కుమారుడు ఇక తిరిగిరాడని తెలిసి కన్నీటి పర్యంతం అవుతున్నారు.

# వనజీవి రామయ్య ఇక లేరు..!

మొదటిపేజీ తరువాయి రామయ్య అని సీఎం రేవంత్? రెడ్డి కొనియాడారు. ఒక వ్యక్తిగా మొక్కలు నాటడం ప్రారంభించి మొత్తం సమాజాన్ని ప్రభావితం చేసిన వ్యక్తి పద్మశ్రీ రామయ్య అని తెలిపారు. రామయ్య మరణం సమాజానికి తీరని లోటు అని, ఆయన కుటుంబ సభ్యులకు సంతాపం తెలియజేశారు. పర్యావరణ రక్షణకు పాటుపడుతూ తన జీవితాన్ని అంకితం చేసిన రామయ్య ఆత్మకు నివాళిని సీఎం అర్పించారు. రామయ్య సూచించిన మార్గం నేటి యువతకు ఆదర్శమని చెప్పుకొచ్చారు.వనజీవి రామయ్య మృతి వార్త తెలిసి తీవ్ర విచారానికి లోనైనట్లు ఏపీ సీఎం చంద్రబాబు తెలిపారు. పచ్చదనం ప్రాధాన్యత చెప్పిన రామయ్య నేటితరానికి ఆదర్శమని చెప్పారు. ఆయన మరణం పర్యావరణ పరిరక్షణ ఉద్యమానికి తీరని లోటు అని పేర్కొన్నారు. ఆయన ఆత్మకు శాంతి కలగాలని కోరుకుంటున్నట్లు చెప్పారు.ఒంటరిగా మొదలై..

రామయ్య ప్రస్థానం ఒంటరిగా మొదలైంది. చేతిలో సంచి, మాసిన పంచె, తలచుట్టూ చెట్లే ప్రాధాన్యం చెప్పే కవచం.. ఎవరెంత హేళన చేసినా వనంతోనే జనం అని గట్టిగా నమ్మారు. తనకు నచ్చిన దారిలోనే వెళ్లారు. తాను నడిచిన, దారెంటా లెక్కలేనన్ని మొక్కలు నాటారు. ఎక్కడ ఖాళీ స్థలం కనిపిస్తే అక్కడ మొక్కలు నాటడం, నాటిన వాటికి నీళ్లు పోయటం ఇదే ఆయన దినచర్య. వన పోషణ కోసం చివరకు కుటుంబం, పిలల పోషణనూ పక్కనబెటారు. పొలంలో పైరు ఎదిగేందుకు ఎరువులు తెమ్మని డబ్బులిస్తే మొక్కల కోసం ఖర్చు చేశారు. చివరకు జీవనయానంలో సొంత భూమిని అమ్ముకున్నారు. స్వచ్ఛమైన గాలి, కాయ గింజలు, చివరకు నెలకొరిగాక వంటచెరుకు అందించే చెట్టును బతికేట్టు చేయటమే లక్ష్యంగా పెట్టుకున్నారు. మొక్కల ప్రేమికుడు, నిత్యకృషీవలుడైన డాక్టర్ రామయ్య దశాబ్దాల వన దీక్షను గుర్తించిన ప్రభుత్వం ‘పద్మశ్రీ’ తో గౌరవించింది. ఖమ్మం జిల్లా చరిత్రలో పద్మశ్రీ




పురస్కారం దక్కించుకున్న మొదటి వ్యక్తిగా చరిత్రలో అరుదైన గౌరవం దక్కించుకున్నారాయన.

# ఆందోళనలకు దిగుతున్న కాంగ్రెస్, ఎంఐఎం

మొదటిపేజీ తరువాయి చెప్పుకొచ్చారు. వక్ఫ్ బోర్డు పేరుతో దేశంలో భారీ దోపిడీ జరుగుతోందని, ఈ దోపిడీని అరికట్టేందుకే సవరణలు చేస్తున్నట్లు తెలిపారు. పార్లమెంట్ ఉభయసభల్లో ఆమోదం పొందిన వక్ఫ్ బిల్లు-2025పై కాంగ్రెస్, ఎంఐఎం పార్టీలు సుప్రీంకోర్టులో సవాలు చేశాయి. ఈ మేరకు కాంగ్రెస్ ఎంపీ మహ్మద్ జావేద్, ఎంఐఎం చీఫ్ అసదుద్దీన్ ఒవైసీ సుప్రీంకోర్టును ఆశ్రయించారు. ఈ బిల్లు రాజ్యాంగ చెల్లుబాటు అంశాన్ని సైతం ఒవైసీ సుప్రీంలో సవాల్ చేశారు. బిల్లులో అంశాలు ముస్లింల సమాజ ప్రాథమిక హక్కులను ఉల్లంఘించేలా ఉన్నాయని ఒవైసీ తనదైన శైలిలో మండిపడ్డారు. నిన్న హైదరాబాద్-పాతబస్తీ మక్కా మసీదు ప్రాంతంలో వక్ఫ్ బిల్లుకు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ కొంతమంది యువకుల నిరసన చేపట్టారు. వక్ఫ్ బిల్లును తిరిగి ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఇలాంటి విపత్కర పరిస్థితుల నడుమ ఈ నెల 19న హైదరాబాద్‌లో ఎంఐఎం బహిరంగ సభ నిర్వహించనుంది. ఈ నెల 23న చలో హైదరాబాద్‌కు ముస్లిం మతపెద్దల పిలుపునిచ్చారు. వక్ఫ్ సవరణ బిల్లు రద్దు చేసే వరకూ తమ పోరాటం ఆగదని ఆల్ ఇండియా ముస్లిం పర్సనల్ లా బోర్డు సభ్యులు ఇప్పటికే ప్రకటించారు. ఈ క్రమంలో వక్ఫ్ సవరణ బిల్లుపై తర్వాతి పరిణామాలు ఎలాంటి మరిన్ని మలుపులు తీసుకుంటాయో వేచి చూడాలి.

## సోనియా, రాహుల్‌కు ఈడీ నోటీసులు

మొదటిపేజీ తరువాయి ఈడీ తన ప్రకటనలో పేర్కొంది. సంబంధిత ఆస్తులను ఖాళీ చేయాలని, లేదా వాటికి వచ్చే అద్దెలను బదిలీ చేయాలని ఆ ప్రకటనలో ఆదేశించింది. పీఎంఎల్ఏ చట్టం కింద ఈ మేరకు చర్యలు తీసుకున్నట్లు తెలిపింది. నేషనల్ హెరాల్డ్ పత్రికకు అసోసియేటెడ్ జర్నల్స్ లిమిటెడ్ ప్రచురణకర్తగా ఉంది. కాంగ్రెస్ అగ్రనేతలు సోనియా, రాహుల్ సహా కొందరు పార్టీ నేతలు ప్రమోటర్లుగా ఉన్న ‘యంగ్ ఇండియన్ ప్రైవేట్ లిమిటెడ్’కు యాజమాన్య సంస్థ. కాంగ్రెస్‌కు ఏజేఎల్ బకాయిపడ్డ రూ.90 కోట్లను వసూలు చేసుకునే విషయంలో ‘యంగ్ ఇండియన్’లో ఆర్థిక అవకతవకలు జరిగాయని ఆరోపణలున్నాయి. ఈ ఆరోపణలపై ఈడీ దర్యాప్తు జరుపుతోంది. దర్యాప్తులో భాగంగానే 2023 నవంబర్‌లో సంబంధిత స్థిరాస్తులతోపాటు ఏజేఎల్‌లో ఈక్విటీ షేర్ల రూపంలో ఉన్న ‘యంగ్ ఇండియన్’ కు చెందిన రూ.90.21 కోట్లను జప్తు చేసింది.ఈ కేసుకు సంబంధించి సోనియాగాంధీ, రాహుల్ గాంధీలతోపాటు ప్రస్తుత కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే, సీనియర్ నేత పవన్ కుమార్ బన్సల్‌లను ఈడీ ఇప్పటికే విచారించింది. వారి స్టేట్‌మెంట్లనూ రికార్డు చేసింది. తాజాగా సంబంధిత స్థిరాస్తుల స్వాధీనానికి నోటీసులు ఇచ్చింది.

# ప్రవీణ్ పగడాల మృతిపై క్లారిటీ

చేశామన్నారు. 26న పోస్టుమార్టం చేసినట్లు చెప్పారు. ఈ కేసుపై ఎన్నో రకాలుగా విచారణ జరిపామన్నారు. దారి పొడవునా ప్రవీణ్‌ను గమనించిన వారిని, ఫోన్‌లో మాట్లాడిన వారందరినీ విచారణ చేశామన్నారు. కుటుంబసభ్యులను కూడా విచారించామన్నారు. ప్రవీణ్ చనిపోయిన స్థలాన్ని విజయవాడ నుంచి ఫోరెన్సిక్ నిపుణులు పరిశీలించి ఆధారాలను సేకరించారని చెప్పారు. అంతే కాకుండా ప్రవీణ్ ప్రయాణించిన బైక్‌తో పాటు.. కొన్ని అనుమానాస్పదంగా ఉన్న బైక్‌లను కూడా ఎగ్జామిన్ చేసినట్లు తెలిపారు. యూపీఐ పేమెంట్స్‌ను కూడా సేకరించామన్నారు. తమకు ఎవరిపైనే అనుమానం లేదని కుటుంబసభ్యుల కూడా చెప్పారన్నారు. విచారణ జరిపి ఆయన మరణానికి కారణమేంటో చెప్పాలని అన్నారన్నారు. ప్రవీణ్ ప్రయాణం చేస్తూ ఆరు మందితో సెల్‌ఫోన్లో మాట్లాడినట్లు తెలిపారు. కొంతమంది సోషల్ మీడియాలో హత్య అని అనుమానాలు వ్యక్తం చేశారని.. వారిని కూడా విచారణ చేశామన్నారు. గత నెల 24న 11 గంటలకు హైదరాబాద్ నుంచి బుల్లెట్ పై బయలుదేరారని.. బుల్లెట్‌ను రాజమండ్రిలోనే విడిచిపెట్టాలని ఆలోచనతో ఆయన బుల్లెట్‌పై బయలుదేరారన్నారు. ‘12.15 గంటలకు నాగోలు సవేరా లిక్కర్ మార్ట్ వద్ద లిక్కర్ కొనుగోలు చేశారు. మధ్యాహ్నం 3 గంటలకు కోదాడ ఆదిత్య వైన్స్ దగ్గర లిక్కర్ కొనుగోలు చేశారు. జగ్గయ్యపేట వద్ద రోడ్‌పై లారీని ఓవర్ టేక్ చేస్తూ రోడ్‌పై పడిపోయారు. వేగంగా వస్తూ కీసర గ్రామం వద్ద రోడ్ పక్కన పడిపోయారు. హెడ్ లైట్ పగిలిపోయింది. 4.51 గంటలకు గొల్లపూడి పెట్రోల్ బంక్ వద్ద పెట్రోల్ కొట్టించారు. మాస్క్ కూడా లేదు. విజయవాడ దుర్గగుడి ఫ్లై ఓవర్ 5 గంటలకు వచ్చారు. 5.15 కు రామవరప్పాడు వచ్చి కింద పడిపోయారు. ఆటో డ్రైవర్ ట్రాఫిక్ పోలీసులకు సమాచారం ఇచ్చారు. ట్రాఫిక్ ఎస్ఐ సుబ్బారావు పాస్టర్ ప్రవీణ్‌తో మాట్లాడారు. ఇక్కడ టీ తాగారు. రాత్రిపూట కాలపర్రు టోల్ ప్లాజా వద్దకు వచ్చారు. రైట్ సైడ్ బ్లింకర్‌తోనే ప్రయాణిస్తున్నారు. ఏలూరులో నిపున్ టానిక్ వైన్ షాపు వద్దకు రాత్రిపూట 10.10 గంటలకు వచ్చారు. ఫోన్ పే చేశారు. కొవ్వూరు టోల్ ప్లాజా వద్దకు రాత్రి 11:31 గంటలకు వచ్చారు. బుల్లెట్‌పై అతివేగంగా వెళుతున్నారు. నయారా పెట్రోల్ బంక్ వద్ద రాత్రి 11.42 గంటలకు రోడ్ పక్కన పడిపోయారు’ అంటూ ఐజీ తెలిపారు.




తొలిఅడుగు
తెలుగు దిన పత్రిక

# హైదరాబాద్‌లో తొలి బుటిక్ స్టోర్ ప్రారంభించిన అవిరా డైమండ్స్

- అవిరా డైమండ్స్ భారతదేశపు ఆభరణ పరిశ్రమలో విప్లవాత్మక మార్పుకు నాంది.
- చెన్నై, బెంగళూరు, పుదుచ్చేరి తర్వాత, హైదరాబాద్‌లో ఇది తొలి స్టోర్.
- అవిరా త్వరలో ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ అంతటా 10 స్టోర్లతో విస్తరణ







తొలిఅడుగు,హైదరాబాద్,ఏప్రిల్ 1: భారతదేశపు అత్యుత్తమ ల్యాబ్ లో ఉత్పత్తి చేసిన డైమండ్ జ్యువెలరీ బ్రాండ్ అయిన అవిరా డైమండ్స్, హైదరాబాద్‌లో తన మొదటి ఎక్స్‌క్లూజివ్ బుటిక్ స్టోర్ ను పిల్లర్ నంబర్ 1749, దుర్గం చెరువు మెట్రో స్టేషన్ సమీపంలో, మాధాపూర్‌లోని కిషెసాప్పిరే భవనం ఎదురుగా గ్రౌండ్ ఫ్లోర్‌లో ప్రారంభించింది. చెన్నై, బెంగళూరు, పుదుచ్చేరి మరియు దుబాయ్‌లలో విజయవంతమైన తర్వాత ఇది సంస్థ యొక్క ఎనిమిదవ స్టోర్. ఇప్పుడు, ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణలో మరిన్ని 10 స్టోర్లతో తన విస్తరణను కొనసాగించేందుకు అవిరా సిద్ధమవుతోంది. ప్రపంచ ప్రమాణాల్లో ఉన్న పర్యావరణ అనుకూలమైన వజ్రాలను (డైమండ్స్) ప్రతి భారతీయ కుటుంబానికి అందుబాటులోకి తీసుకురావడం అవిరా యొక్క లక్ష్యం.

హైదరాబాద్ స్టోర్‌లో అవిరా బ్రాండ్‌కు ప్రతీక అయిన ఆకర్షణకు ఆధునికతను జోడించి, వినియోగదారులకు హృదయాన్ని హత్తుకునే షాపింగ్ అనుభవాన్ని అందిస్తున్నారు. మక్కువ కలిగించే లైటింగ్‌తో ఏర్పాటు చేసిన షోకేస్‌లలో రోజువారీ ధరించగల ముక్కుపూసలు, నాజూకైన రింగులు నుండి వధూవరులను ఆకట్టుకునే మంగళ సూత్రాలు, గాజులు, బ్రేస్‌లెట్లు, సోలిటైర్ స్టడ్స్ వరకూ విస్తృతమైన కలెక్షన్‌ను అందిస్తున్నారు. ప్రతి డిజైన్‌ను ఆధునిక అభిరుచి ప్రకారం రూపొందించినప్పటికీ, సంప్రదాయ విలువలను ఇది చక్కగా ప్రతిబింబిస్తుంది. ఈ స్టోర్ ప్రత్యేకత %-% ఇది పూర్తిగా ల్యాబ్ లో ఉత్పత్తి చేసిన వజ్రాలకే అంకితమైనది %-% ఇవి ప్రకృతికి అనువైన నైతిక ప్రమాణాల్లో తయారైనవి, ప్రకాశవంతమైనవి.

1600 చదరపు అడుగుల విస్తీర్ణంలో రూపొందించిన ఈ బుటిక్ స్టోర్, అవిరా సస్టెయినబుల్ లగ్జరీ తత్వాన్ని ప్రతిఫలించేలా డిజైన్ చేయబడింది. ప్రత్యేకంగా రూపొందించిన ఇంటీరియర్లు, కస్టమ్ డిస్ప్లేలు, వ్యక్తిగత స్టైలింగ్ సహాయం %-% అన్నీ వినియోగదారులకు ప్రాముఖ్యమైన, అందమైన ఆభరణాలను ఎంచుకునేలా దోహదపడతాయి.

అవిరా డైమండ్స్ 2021లో శ్రీ సురేష్ జైన్ గారి ఆధ్వర్యంలో, పూజా గోల్డ్ ప్యాలెస్ కు అనుబంధంగా స్థాపించబడింది. అత్యాధునిక ల్యాబ్‌ల్లో, నైతిక ప్రమాణాల ప్రకారం ఉత్పత్తి చేయబడే ఈ వజ్రాలు అత్యున్నత నాణ్యతతో రూపుదిద్దుకుంటాయి. అవార్డు గెలుచుకున్న డిజైనర్లు, నైపుణ్యం కలిగిన కార్మికులతో చెన్నైలోని అగ్రశ్రేణి ఉత్పత్తి కేంద్రంలో ప్రతీ ఆభరణాన్ని రూపకల్పన చేస్తారు. స్థిరమైన అభివృద్ధిని, నైపుణ్యం లక్ష్యంగా పెట్టుకొని మరియు అందుబాటును సమన్వయం చేస్తూ అవిరా భారతదేశపు ఫైన్ జ్యువెలరీ అనుభవాన్ని పునర్‌నిర్వచిస్తోంది.

ల్యాబ్ లో ఉత్పత్తి చేసే వజ్రాలు %-% భూమిలో తవ్వే వజ్రాలకు ప్రత్యామ్నాయంగా, ప్రకృతికి హానికరం కాకుండా ఉంటాయి. ఇవి అదే రసాయన, భౌతిక, ఆప్టికల్ లక్షణాలతో ఉంటాయి, కానీ దాదాపు 70% తక్కువ ఖర్చుతో లభిస్తాయి. అవిరా నుండి ప్రతీ డైమండ్ 4%జం% ప్రమాణాల ప్రకారం గ్రేడ్ చేయబడి, సర్టిఫికేట్ మరియు గోల్డ్ హాల్‌మార్క్‌తో వస్తుంది. కంపెనీ 100% లైఫ్‌టైమ్ ఎక్స్ఛేంజ్ మరియు ప్రస్తుత ధరల ప్రకారం 80% బైబ్యాక్‌ను అందిస్తోంది. అవిరా ప్రత్యేకంగా రూపొందించిన ఆభరణాలను కేవలం 10 పని రోజులలో డెలివరీ చేసే సౌలభ్యాన్ని కూడా కలిగి ఉంది. సంస్థ వ్యవస్థాపకుడు సురేష్ జైన్ గారు భూమిని తవ్వకుండా ప్రయోగశాలలో వజ్రాలను సృష్టించే ఆలోచనపై మంత్రముగ్ధులయ్యారు. నాణ్యతపై ఎలాంటి రాజీ లేకుండా, ప్రతి మహిళకు స్థిరమైన ఆధునికతని అందించడమే బ్రాండ్ లక్ష్యం. పురుషుల కోసం ప్రత్యేక కలెక్షన్ కూడా అందుబాటులో ఉంది. రూ.10,000/- నుండి ప్రారంభమయ్యే హస్తకళా డైమండ్ ఆభరణాల్లో ఇయరింగ్స్, బాంగిల్స్, బ్రేస్‌లెట్లు, నెక్ పీసులు, సోలిటైర్‌లు, కలర్డ్ డైమండ్స్ లభ్యం. "ప్రకృతి పట్ల బాధ్యతతో కూడిన డైమండ్ల భావన నన్ను గాఢంగా ఆకట్టుకుంది. దీని ద్వారా పరిశ్రమలో పెద్ద మార్పు తీసుకురాగలమని తెలుసుకున్నాం. హైదరాబాద్‌లో మా తొలి స్టోర్‌తో, నగల వైభవానికి ప్రసిద్ధిగాంచిన ఈ నగరానికి అవిరా యొక్క ప్రత్యేకతను అందించడంలో గర్వంగా ఉంది. లోపల నుండి వెలుపల వరకు అందమైన డైమండ్లను ప్రతి హైదరాబాద్ కుటుంబానికి అందించాలనే లక్ష్యంతో మేమివస్తున్నాం," అని సంస్థ వ్యవస్థాపకులు మరియు మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ సురేష్ జైన్ అన్నారు. ఫ్రాంచైజీ భాగస్వాములు డాక్టర్ శిల్పా రెడ్డి కొల్లా మరియు కొల్లా అరవింద్ రెడ్డి, కొల్లా గ్రూప్ ద్వారా రియల్ ఎస్టేట్ మరియు నిర్మాణంలో ప్రముఖంగా ఉన్నారు. ప్రయోగశాలలో ఉత్పత్తి చేయబడిన వజ్రాలు స్థిరమైన లగ్జరీకి భవిష్యత్తు అని వారు నమ్ముతున్నారు.

# హఫీజ్ పేట్ డివిజన్ బీజేపీ క్రియాశీలక సభ్యుల సమావేశం






తొలిఅడుగు, మియాపూర్: సప్తగిరి ఎన్ క్లేవ్, మదీనగూడ లో , హఫీజ్ పెట్ డివిజన్ బిజెపి అధ్యక్షులు కైతాపురం జితేందర్ ఆధ్వర్యంలో భారతీయ జనతా పార్టీ హఫీజ్ పెట్ డివిజన్ క్రియాశీలక సభ్యుల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి డివిజన్ ఇంచార్జ్ అరుణ్ కుమార్ పాల్గొన్నారు. మహాత్మ జ్యోతిబా పూలే 198వ జయంతి పురస్కరించుకొని వారి చిత్రపటానికి పూలమాల వేసి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. రానున్న రోజుల్లో డివిజన్‌లో నిర్వహించవలసిన వివిధ కార్యక్రమాలు, సంస్థాగత విషయాలపై చర్చించడం జరిగింది, ఈ కార్యక్రమంలో డివిజన్ బిజెపి క్రియాశీలక సభ్యులు మహేష్ యాదవ్ , కోటేశ్వరరావు , అజిత్ సేనాపతి , రమణయ్య , రవి గౌడ్ , పృథ్వీ కాంత్ గౌడ్ , పవన్ కుమార్ , సత్యనారాయణ రాజు, రాధాకృష్ణ , నిర్మల , పావని , రవి ముదిరాజ్ , శ్రీనివాస్ యాదవ్ , కృష్ణంరాజు ,కృష్ణయ్య , రామ్ రెడ్డి , ప్రభాకర్ రెడ్డి , నవీన్ , సుబ్బారావు , శివాజీ , రాజ్ కుమార్, ఇతరులు పాల్గొన్నారు.

# చలో వరంగల్ పోస్టర్ ఆవిష్కరణ చేసిన పఠాన్ చెరు బిఆర్ఎస్ నాయకులు





తొలిఅడుగు, పటాన్ చెరు, బొల్లారం: ఈ నెల 27న జరగనున్న బీఆర్ఎస్ రజతోత్సవ వేడుకల బహిరంగ సభ వాల్ పోస్టర్ ను పఠాన్ చెరు బిఆర్ఎస్ నాయకులు ఆవిష్కరించారు. బొల్లారం మున్సిపల్ పరిధిలోని బిఆర్ఎస్ సీనియర్ నాయకులు, మాజీ జడ్పీటీసీ కొలన్ బాల్ రెడ్డి ఇంటి దగ్గర నిర్వహించిన కార్యక్రమంలో వాల్ పోస్టర్ విడుదల చేశారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు, అభిమానులు భారీగా తరలి వచ్చి కార్యక్రమం విజయవంతం చేయాలని బిఆర్ఎస్ నాయకులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పఠాన్ చెరు బిఆర్ఎస్ పార్టీ కో ఆర్డినేటర్ ఆదర్శ్ రెడ్డి, రాష్ట్ర యువత నాయకులు వెంకటేష్ గౌడ్, రాష్ట్ర నాయకులు సోమిరెడ్డి, ప్రకాశం చారి, బిఆర్ఎస్ పార్టీ జిన్నారం మండల అధ్యక్షులు నాయికోటి రాజేష్, తాజా మాజీ సర్పంచులు శివరాజ్, జనార్ధన్, సురేందర్ గౌడ్, గద్దె నరసింహ, మాజీ ఎంపీపీ కొలన్ రవీందర్ రెడ్డి, మాజీ కౌన్సిలర్లు వేణుగోపాల్ రెడ్డి, జైపాల్ రెడ్డి, శ్రీకాంత్ యాదవ్, బీరప్ప యాదవ్, మాజీ ఎంపీటీసీ రత్నం, యాదగిరి, ఆకుల భార్గవ్, ప్రభాకర్ రెడ్డి, పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# కేసీఆర్ పోరాట స్ఫూర్తితోనే తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు

- గులాబీ జెండే.. తెలంగాణకు అండ
- రజతోత్సవ సభను విజయవంతం చేయాలి
- ఈ నెల 27న వరంగల్ లో పెద్ద ఎత్తున సభ
- విద్యార్థులు భారీ సంఖ్యలో తరలి రావాలి
- శేరిలింగంపల్లిలో బీఆర్ఎస్వీ పోస్టర్ ను విడుదల చేసిన రవీందర్ యాదవ్
- తెలంగాణను అభివృద్ధి చేసన ఘనత కేసీఆర్ ది
- బీఆర్ఎస్సే తెలంగాణకు రక్ష రవీందర్ యాదవ్




తొలిఅడుగు, శేరిలింగంపల్లి: భారత రాష్ట్ర సమితి పార్టీ రజతోత్సవ సభను విజయవంతం చేయాలని భారాస సీనియర్ లీడర్, శేరిలింగంపల్లి యువనేత రవీందర్ యాదవ్ పిలుపునిచ్చారు. పెద్ద సంఖ్యలో శేరిలింగంపల్లి నుంచి తరలి రావాలని కోరారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో శేరిలింగంపల్లికి ప్రత్యేక స్థానం ఉందన్నారు. శనివారం తన కార్యాలయంలో బీఆర్ఎస్వీ శేరిలింగంపల్లి నియోజవర్గంకు సంబంధించి విద్యార్థులు రూపొందించిన పోస్టర్ ను వారితో కలిసి రవీందర్ యాదవ్ విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ ప్రజలకు కొండంత అండ గులాబీ జెండా అని తెలిపారు. ఈ నెల 27న వరంగల్ లోని ఎల్కతుర్తి వద్ద పెద్ద ఎత్తున నిర్వహిస్తున్న రజతోత్సవ సభకు విద్యార్థులు కూడా భారీ సంఖ్యలో తరలి రావాలన్నారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో విద్యార్థులు ప్రధాన పాత్ర పోషించారన్నారు. భారాస అధినేత కేసీఆర్ చేపట్టిన నిరాహారా దీక్ష స్ఫూర్తితో విద్యార్థులు ఉద్యమిస్తే పోరాటం మరో స్థాయికి చేరుకుందన్నారు. నాడు ఇద్దరు ఎంపీలతో కేసీఆర్ తెలంగాణ సాధించుకు వచ్చారని కొనియాడారు. కొత్తగా ఏర్పాటు అయిన తెలంగాణ ఆగం కాకుండా కేసీఆర్ నిరంతరం శ్రమించారని చెప్పారు. తెలంగాణను అభివృద్ధి చేసిన చరిత్ర కేసీఆర్ దేనని, దాన్ని పాడు చేసే ఆలోచనతో ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం, సీఎం రేవంత్ రెడ్డి వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. రజతోత్సవ సభను శేరిలింగంపల్లిలోని ప్రతి ఒక్కరు పెద్ద ఎత్తున తరలి రావాలని ప్రత్యేకంగా కోరారు. ఈ కార్యక్రమంలో రవీందర్ యాదవ్ తో బి ఆర్ ఎస్ యువజన నాయకులు గణేష్ రెడ్డి విద్యార్థి నాయకులు రాజు యాములవలస, మియాపూర్ రాజు, ముజీబ్ ,కోటి, రమణ ,రోహిత్, జస్వంత్ ,తాతాజీ, భార్గవ్ పాటుగా పలువురు బీఆర్ఎస్వీ విద్యార్థులు పాల్గొన్నారు.

# సమ్మర్ సెలవు దినాలలో కార్పోరేట్ కళాశాల కర్కషత్వం

- తీవ్ర మనోవేదనకు గురవుతున్న విద్యార్థులు
- తాళాలు వేసి విద్యార్థుల నిర్బంధం
- ప్రశ్నిస్తే భయపడమంటూ పోకడ
- విద్యార్థుల చావులకు కారణమవుతున్న పట్టించుకోరా
- విద్యార్థి సంఘ నాయకుడు మురళి
- వెంటనే అధికారులు చర్యలు తీసుకోవాలి



- కళాశాల ముందు బయటయింంచినఇంటర్ మొదటి సంవత్సరం విద్యార్థులు

తొలిఅడుగు, మాదాపూర్: తరగతి గదిలో స్వేచ్ఛగా విద్యార్థులు భవిష్యత్తు నిర్మించాల్సిన భావిభారతపౌరులను కార్పోరేట్ కళాశాలల యాజమాన్యాలు కొన్ని విద్యార్థులను తీవ్ర మానసిక ఇబ్బందులకు గురి చేస్తున్నారు. తమకు రావాల్సిన డబ్బుల ఆదాయమే తప్పా విద్యార్థుల శ్రేయస్సును ఏ మాత్రం పరిగణలోకి తీసుకోవడం లేదు. వాస్తవానికి ఇంటర్మీడియట్ పరీక్షలు ముగిసిన తరువాత వారికి వేసవి సెలవులు ఇవ్వాల్సి ఉంటుంది. అయినా ప్రత్యేక తరగతులు అంటూ తల్లిదండ్రుల నుంచి ముక్కుపిండి మరీ డబ్బులు దండుకుంటున్నారు. తమ పిల్లల భవిష్యత్తు కంటే ఏది ఏక్కవ కాదనే తల్లిదండ్రుల ఆలోవనను అవకాశవాదంగా మలుచుకుంటున్నారు. ఇది ఇలా ఉంటే .. కార్పోరేట్ కాలేజిలు అయిన శ్రీ చైతన్య, నారాయణ కళాశాలలు చాలా కర్కషత్వంగా వ్యవహరిస్తున్నాయి. విద్యార్థుల మానసిక ఆందోళనలకు తీవ్ర కారణం అవుతున్నాయి. కేవలం ర్యాంకుల కోసం విద్యార్థుల ను యంత్రాల్లా మార్చేస్తున్నారు. ఇంటర్ మొదటి సంవత్సరం పరీక్షలు పూర్తయి పది రోజులు గడవకముందే ఖచ్చితంగా రావాలని ఆదేశాలు ఇవ్వడంతో విద్యార్థుల తల్లిదండ్రులు వేసవి కాలానికి సంబందించి ప్రత్యేక ఫీజులు చెల్లించి చేర్పించేలా చేశారు. కాసుల కోసం కార్పోరేట్ కళాశాలలు ఎంతకూ వెనుకాడడం లేదు. అయితే గతంలో విద్యార్థులు మానసిక ఒత్తిడి తో ఆత్మహత్య లు చేసుకున్న సంఘటనలు అనేకం ఉన్నాయి. అయినా అవేమి వీరికి పట్టవు.

- కార్పోరేట్ కళాశాలల కర్కషత్వం...

కార్పోరేట్ కళాశాలలు కర్కషత్వాన్ని మాత్రం వీడడం లేదు. లక్షల్లో ఫీజులు వసూలు చేసుకుంటూ విద్యార్థుల ను మానసిక క్షోభకు గురి చేస్తున్నట్లు ఓ విద్యార్థి ఆవేదన కన్నీళ్లను తెప్పించింది. రెక్కల కష్టాన్ని నమ్ముకున్న మా నాన్న లక్షల రూపాయలు చెల్లించాడని .. ఒకవేళ కాస్త ఆలస్యం అయినా హాల్ టికెట్లు ఇవ్వకుండా ఇబ్బందులకు గురి చేస్తున్నారని పేర్కొన్నారు. ఇప్పటికే తడిసిమోపెడు అవుతున్న ఫీజులకు ప్రత్యేక తరగతుల పేరిట వసూలు చేస్తున్నారన్నారు. ఉదయం 6 గంటల నుంచి రాత్రి 11 గంటల వరకు మిషన్లలా ఒత్తిడికి గురి చేస్తున్నారని దీంతో ఒక్కోసారి మానసికంగా తీవ్ర ఆందోళన చెందుతున్నామన్నారు. మరో వైపు తల్లిదండ్రులతో కనీసం తమ బాద్యతను చెప్పుకునే అవకాశం ఇవ్వడం లేకుండా భయాందోళనలకు గురి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

- తాళాలు వేసి జైల్లో నిర్భందించినట్లుగా..

ప్రస్తుతం వేసవిలో తరగతులు నిర్వహిస్తున్న సందర్భంగా తమను జైలులో నిర్భందించినట్లు బందించారని ఆవేదన వ్యక్తం చేశారు. వేసవిలో తల్లిదండ్రులతో స్వేచ్ఛగా కొన్ని రోజులు గడపకుండా తమను, తమ తల్లిదండ్రుల పై ఒత్తిడి తెచ్చి ఇలా వ్యవహరిస్తున్నారు. ఎలాగైనా తమకు వేసవి సెలవులు ఇప్పించాలని విద్యార్థులు కోరారు. దీంతో అనేక మంది విద్యార్థులు ఇదే అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. అలాగే తమకు పెట్టే భోజనం కూడా సరిగా ఉండదని తెలిపారు.

- విద్యార్థుల చావుకు కారణమవుతున్నా పట్టించుకోరా...!

నారాయణ, శ్రీ చైతన్య, మరికొన్ని కార్పోరేట్ కళాశాలలో అనేక మంది పిట్టల్లా రాలిపోతున్నా ప్రభుత్వానికి చలనం లేకుండా పోతుందని ఎఐఎఫ్ డీఎస్ విద్యార్థి సంఘ నాయకులు ప్రశ్నించారు. కార్పోరేట్ కళాశాలలకు ప్రభుత్వం తలొగ్గిందని బావించాల్సి ఉంటుందన్నారు. ఇప్పటికైనా తీరు మార్చుకోవాలని హెచ్చరించారు. ఇంటర్మీడియట్ బోర్డు ఇంత జరుగుతున్న నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరించడం వెనుక మతలాబు ఏమిటని ప్రశ్నించారు. ఇది ఇలాగే కొనసాగితే ఖచ్చితంగా పెద్ద ఎత్తున ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు.

డిఐఈఓ అన్న విద్యార్థి సంఘాలన్న ఏమిచేసుకుంటారో చేసుకోండి.

ఎవరు ప్రశ్నించినా మేం భయపడం మాకు అన్ని తెలుసు.. మాకు పెద్దల నుంచి మద్దతు ఉంది.. మీరేం చేసుకుంటారో చేసుకోండి అంటూ నారాయణ బైపీసీ క్యాంపస్ మేనేజ్మెంట్ ఎజిఎమ్ చక్రి దురుసుగా వ్యవహరించారు. అందులో భాగంగా విద్యార్థి సంఘ నాయకులు అడిగినా ప్రశ్నలకు సమాధానం చెప్పాల్సింది పోయి.. పోకడకు పోయారు. మేం ఎవ్వరికీ భయపడం.. మాకు ఎవరిని ఎలా మేనేజ్ చేయాలో మాకు తెలుసు మీరేం చేస్తారో చేసుకోండి అంటూ చిందులు వేశారు. చందనాయక్ తండాలో నిర్వహిస్తున్న బైపిసి క్యాంపస్ కు కోడ్ లేదు, ఇంటర్ మొదటి సంవత్సరం రిజల్ట్స్ రాకముందే సెకండ్ ఇయర్ క్లాసు లు చెప్తున్నారు. మరో పక్క అడ్మిషన్స్ జోరు నడుస్తుంది అని వెంటనే ఎఐఎఫ్ డి ఎస్ రాష్ట అధ్యక్షుడు మురళి రంగారెడ్డి జిల్లా డిఐఈఓ వెంక్య నాయక్ గారితో ఫోన్ చేసి ఎజిఎమ్ ప్రవర్తన మరియు జరుగుతున్న తంతు చెప్పగా వెంటనే కాలేజీ సెలవులు ప్రకటించాలని ఎక్కడిదక్కడ ఆపేయాలి లేదంటే సీజ్ చేస్తా అని చెప్పిన మేనేజ్మెంట్లో మాత్రం మమ్మల్ని ఎవరు ఏమి చెయ్యలేరు అనే ధీమాతో నిమ్మకు నిరేతనట్లు వ్యవహరిస్తున్నారు. అటు విద్యార్థులు, ఇటు విద్యార్థి సంఘాల నాయకులు, మరో వైపు జర్నలిస్టులను సైతం తీసిపారేసినట్లుగా సదరు వ్యక్తి దూకుడు నిజంగా దుర్మార్గం. ఈ వ్యవహారం పై సంబందిత శాఖ అధికారులు స్పందించాల్సిన అవసరం ఉంది. లేకుంటే విద్యార్థుల పరిస్థితి ఆందోళనకరంగా మారే అవకాశం లేకపోలేదు. వీలైనంత త్వరగా డిఐఈఓ వెంక్య నాయక్ స్పందించి విద్యార్థులు హక్కులను కళారాస్తున్న ఇలాంటి కళాశాల మూసివేయాలని ఎఐఎఫ్ డి ఎస్ రాష్ట అధ్యక్షుడు మురళి అన్నారు.



- ఎఐఎఫ్ డి ఎస్ రాష్ట అధ్యక్షుడు మురళి


# సంపాదకీయం

రేడియో అన్నయ్యగా సుప్రసిద్ధలు

పిల్లలారా రారండోయ్... బాల బాలికలు రారండోయ్... బాలల ప్రోగ్రాం విన రారండోయ్... అంటూ ప్రారంభమై, పాటతో మొదలై... 'పోదామా ఇక పోదామా ఇళ్లకు... మన ఇళ్లకు...అనే ముగింపుతో వినిపించే రేడియోలో ప్రసారమయ్యే బాలానందం కార్యక్రమం కోసం పిల్లలే కాదు...పెద్దలు సైతం ఉత్సాహంతో ఎదిరిచూసిన పాత జ్ఞాపకాలు అయిదు పదుల వయసు దాటిన వారికి చేటుగి పోనివి. రేడియో అన్నయ్యగా న్యాయ పతి రాఘవరావు, రేడియో అక్కయ్యగా ఆయన సతీమణి కామేశ్వరి కలిసి ఆకాశవాణి ద్వారా నిర్వహించిన పిల్లల కార్యక్రమాలు మరిచి పోలేనివి. న్యాయపతి రాఘవరావు పేరు నేటి తరానికి తెలియక పోవచ్చు. అయితే రేడియో ప్రధాన మనో రంజన సాధనంగా ఉన్న పాతకాలపు రోజుల్లో రేడియో అన్నయ్యగా ఆయన సుపరిచితులు. పిల్లలే సర్వస్వంగా ఎంచి, పిల్లల కోసం అయన ఒక్కరే కాక, సహధర్మచారిణి అయిన కామేశ్వరితో కలిసి ఎన్నో పిల్లల కార్యక్రమాలను నిర్వహించారు. బాలికల శ్రేయస్సు, సాంస్కృతిక వికాసానికి తన జీవితాన్ని అంకితం చేసిన విద్యావేత్త, కళా కోవిదుడు, రచయిత. నాటి రేడియో శ్రోతల హృదయాలలో సుస్థిర స్థానాన్ని సంపాదించు కున్నారు.న్యాయపతి రాఘవరావు (ఏప్రిల్ 13, 1905 – ఫిబ్రవరి 24, 1984) రేడియో అన్నయ్యగా ప్రసిద్దుడు, ఆంధ్ర బాలానంద సంఘం సంస్థాపకుడు, బాలసాహిత్యవేత్త, బాలబాలికల శ్రేయస్సు, సాంస్కృతిక వికాసానికి తన జీవితాన్ని అంకితం చేసిన విద్యావేత్త, కళాకోవిదుడు, రచయిత. పిల్లల కోసం ఎవరూ, ఏ సంస్థా, ఏ ప్రభుత్వమూ చేయనంత కృషి సలిపారు రాఘవ రావు. 1905వ సంవత్సరం ఏప్రిల్ 13న ఒరిస్సాలోని బరంపురంలో అయన జన్మించారు. తండ్రి న్యాయపతి రామానుజస్వామి ప్రముఖ న్యాయవాది. పాఠశాల చదువు అనంతరం విజయనగరంలోని మహారాజ కళాశాలలో డిగ్రీ పూర్తి చేసారు. 1934లో కామేశ్వరితో పెళ్ళయింది. "రేడియో అక్కయ్య"గా పేరుగాంచిన న్యాయపతి కామేశ్వరి ఆమే. రాఘవరావుకు బాల్యం నుంచి పిల్లలంటే ప్రాణం. వారికి కథలు చెప్పటమన్నా, నటించి చూపటమన్నా మహా ఇష్టం. పాఠశాలలో వక్తృత్వ పోటీల్లో కథలు చెప్పే పోటీల్లో ప్రథమ బహుమతులన్నీ ఆయనకే సొంతం, సొత్తు అయ్యేవి. డిగ్రీ అయ్యాక, మద్రాసులో "ది హిందూ" పత్రికలో విలేఖరిగా జీవితం ప్రారంభించి, పది సంవత్సరాల తరువాత, దానికి రాజీనామా చేసి, ఆకాశవాణిలో కాంట్రాక్టు పద్ధతిపై చేరాడు. ఆ రోజుల్లో బీ.బీ.సీ లోని పిల్ల కార్యక్రామాల తరహాలో మన దేశంలో కూడ రేడియో చిన్న పిల్లల కొరకు రేడియో ప్రసారలను చేపట్టాలని అప్పటి ప్రభుత్వం జాతీయ స్థాయిలో ఒక నిర్ణయం తీసుకుంది. మద్రాసు రేడియోలో పిల్లల కార్య క్రమాలను దుర్గాబాయి దేశముఖ్ నిర్వహించే వారు. 1933 లో రాఘవ రావు, కామేశ్వరి జంటకు ఆ అవకాశం వరించింది. అక్కడ చేరిన తరువాత చిన్నపిల్లల కార్యక్రమాలను ప్రతి వారం నిర్వహించే పద్ధతిని ప్రవేశ పెట్టారు. ఈ కార్యక్రమం నిర్వహిస్తూ క్రమంగా రాఘవరావు "రేడియో అన్నయ్య"గా పేరొందారు. ప్రతి ఆదివారం "ఆటవిడుపు" అనే కార్యక్రమం ప్రారంభించి, తెలుగు బాల బాలికలను... రారండోయ్ రారండోయ్... పిల్లల్లారా రారండోయ్ అంటూ పిలుపు నిచ్చారు. ఆయనకు చేదోడు వాదోడుగా ఆయన శ్రీమతి న్యాయపతి కామేశ్వరి అండగా నిలిచి ఆ కార్యక్రమాలను విజయవంతం చేసి "రేడియో అక్కయ్య" గా పేరొందారు. రేడియోలో పనిని వారు ఉద్యోగంగా కాకుండా ఒక ఉద్యమంగా భావించారు.ఆటవిడుపు కార్యక్రమానికి శ్రోతల సంఖ్య విపరీతంగా పెరిగి పోయింది. దాంతోపాటే ఆ కార్యక్రమంలో పాల్గొనే పిల్లల సంఖ్యకూడా ఎక్కువ కావటంతో పది సంవత్సరాల లోపు పిల్లలకు శనివారం బాలానందం అనీ, పది సంవత్సరాలు పైబడిన వారికి ఇతర కార్యక్రమం పెట్టి బాలబాలికల సృజనాత్మక శక్తిని పెంపొందించే ప్రయత్నంలో రేడియో అన్నయ్య ఎంతో కృషి చేశారు. వారిని ఒడిలో కూర్చో పెట్టుకుని లాలించి, ముద్దాడి, ముద్దు ముద్దు పాటలు పాడిస్తూ, వారి పాట కనుగుణంగా నోటితో రకరకాల ధ్వనులను చేస్తూ మధ్య మధ్యలో అగ్గిపెట్టితో చిత్రవిచిత్ర ధ్వనులు చేస్తూ ఆ కార్యక్రమం వింటున్న వారికి గిలిగింతలు పెట్టే వారు. వాస్తవానికి ఆ కార్యక్రమం కోసం పిల్లలకన్నా పెద్దలే ఆతృతగా వేచి చూసేవారన్నది వాస్తవం. రేడియో అన్నయ్య సృష్టించిన పాత్రల్లో "మొద్దబ్బాయి, పొట్టిబావ, చిట్టిమరదలు, దొడ్డమ్మ" శ్రోతలను విశేషంగా ఆకట్టుకున్నాయి. ఆయన "బూరెల మూకుడు, కొంటె కిష్టయ్య, పిల్లలకే స్వరాజ్యం వస్తే, చీమ కథ, ఏనుగొచ్చిందేనుగు, బడి గంట, మడతకుర్చీ, రామూ సోమూ, పిల్లల దొంగ" ఇంకా అనేక హాస్య నాటికలు, గమ్మత్తు నాటికలు, చిట్టి నాటికలు దాదాపు పన్నెండు వందలకు పైగా రచించి వాటిని పిల్లలతో వేయించారు. దాదాపు పది చలన చిత్రాలలో కూడా పిల్లలచే వేషం వేయించారు. అనేక గ్రామఫోను రికార్డులు ఇచ్చి పిల్లల బంగారు భవిష్యత్తుకు ఎవరూ, ఏ సంస్థా , ఏ ప్రభుత్వమూ చేయనంత కృషి సలిపారు. 1940లో మద్రాసులో ఆంధ్ర బాలానంద సంఘం స్థాపించారు. రేడియో కార్యక్రమాల అనంతరం అన్నయ్య చేపట్టిన మరో బృహత్కార్యం బాలల కోసం "బాల" పత్రికను ప్రచురించడం. అంతవరకూ పిల్లలకంటూ ఒక పత్రిక లేదు. "బాలకేసరి" అనే పత్రిక కొంతకాలం వచ్చినా అది వెంటనే ఆగిపోయింది. రేడియో అన్నయ్య పిల్లల పత్రిక అవసరం గుర్తించి 1945లో బాల పత్రిక స్థాపించి బాల సాహిత్యంలో అనేక ప్రయోగాలు చేశారు. అది అపారమైన ప్రభావాన్ని చూపింది. రేడియో అన్నయ్య స్థాపించిన "ఆంధ్ర బాలానంద సంఘం" విజయభేరి మ్రోగించింది. 1956లో హైదరాబాదు లో బ్రాంచి కూడా వెలిసింది. అనంతరం ఈ విజయం గ్రహించి బాలబాలికల పత్రికల సంఘాల అవశ్యకతను గుర్తించి అనేక బాలానంద సంఘాలు ఏర్పడ్డాయి. బాలపత్రికలు ఎన్నో వెలిశాయి. జవహర్ బాలభవన్ (1966), ఆంధ్రప్రదేశ్ బాలల అకాడమీ (1976) స్థాపనకు ఆయన విశేషమైన కృషి చేశారు. ఆ సంఘంలో అనేక చక్కని కార్యక్రమాలు ఇప్పటికీ జరుగుతున్నాయి. సంగీతం, నాట్యం, నాటకం, మేజిక్. హిప్నాటిజం రంగాల్లో కూడా శిక్షణనిస్తూ అదొక బాలల దైవమందిరంగా అలరారుతోంది. బాలబాలికల ప్రగతికై పాటుబడిన న్యాయపతి రాఘవరావుకు సంతానంలేదు. రేడియో అన్నయ్య , అక్కయ్యల కున్న లక్షల ఆస్తిని ఆంధ్ర బాలబాలికలకే ధారాదత్తం చేసిన త్యాగ ధనులు.బాలబాలికల ఆటపాటలకు, వారిలో నిక్షిప్తమై ఉన్న సహజమైన కళాకౌశలానికి ప్రోత్సాహం అందించే వేదిక కోసం ప్రభుత్వంచే బాలల అకాడమీ స్థాపింప చేసి, ఆయన ఆశయాన్ని సాకారం రేడియో అన్నయ్య ధన్యులు. బాలానందం రేడియో అన్నయ్య 1984 ఫిబ్రవరి 24న పరమపదించారు. రేడియో అన్నయ్య శత జయంతి సందర్భంగా తపాలా శాఖా ఒక ప్రత్యేక కవరు విడుదల చేసింది.

# వడ్డీ వారి వివాహ వేడుకలో పాల్గొన్న డాక్టర్ చల్లా.

తొలి అడుగు దినపత్రిక, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా, ఏప్రిల్ 12 : ఆలమూరు:ఆలమూరు ఎస్ జె ఆర్ ఫంక్షన్ హాల్ లో శు క్రవారం రాత్రి జరిగిన వడ్డీ మణిబాబు, చీకట్ల సత్యనారాయణ వారి వివాహ వేడుకలో పాల్గొని నూతన వధువరులైన రామాంజనేయులు–వెంకటలక్ష్మి లను ఆశీర్వదించిన ప్రముఖ వ్యాపారవేత్త, జాతీయ సేవా పురస్కార్ అవార్డు గ్రహీత డాక్టర్ చల్లా ప్రభాకర్ రావు. ఈ కార్యక్రమంలో కొత్తపేట నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్చార్జ్ బండారు శ్రీనివాస్,చల్లా నానాజీ,చల్లా



బుజ్జిబాబు,డిపిరావు,వెత్సా నెహ్రు,నార్గని సెంథిల్ కుమార్,నార్గని వీరబాబు తదితరులు పాల్గొన్నారు.

# అంతిమ సంస్కారం కూడా గౌరవప్రథంగా ఉండాలి

- చివరిసారిగా వీడ్కోలు పలికే వారికి పూర్తి సౌకర్యాలు కల్పించాలనే లక్ష్యంతోనే
- కొత్తపేట కైలాస భూమి అభివృద్ధికి అంకురార్పణ : ఎమ్మెల్యే సత్యానందరావు



తొలి అడుగు దినపత్రిక, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా, ఏప్రిల్ 12 : కొత్తపేట జీవిత మజిలీలో అంతిమ సంస్కారం కూడా గౌరవప్రథంగా ఉండాలని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అన్నారు.కొత్తపేట బోడిపాలెం వంతెన దిగువన సుడిగుండాల పాయ వద్ద ఏర్పాటు చేసిన కైలాస భూమిని ఎంపీ హరీష్ మాధూర్,జనసేన ఇంచార్జ్ బండారు శ్రీనివాస్,ఆకుల రామకృష్ణ,బండారు సంజీవ్ లతో కలిసి ఈరోజు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మనిషి జీవితంలో చివరి ఘట్టం పూర్తి సౌకార్యాలతో సాగనంపాలనే ఆలోచన నేడు ఈ కైలాస భూమిని అభివృద్ధి చేయడం జరిగిందని తెలిపారు.మరణించిన వ్యక్తి కుటుంబ సభ్యులు మరియు చివరిసారిగా వీడ్కోలు పలకడానికి వచ్చిన వారికి ఎలాంటి అసౌకర్యం లేకుండా కైలాస భూమిని అభివృద్ధి చేసినట్లు పేర్కొన్నారు.గతంలో ఈ ప్రదేశంలో అంత్య క్రియలు చేయడానికి వీలుగా ఉండేది కాదని,అంత్యక్రియల అనంతరం స్నానం చేయడానికి కూడా అవకాశం లేదని చెప్పారు.అటువంటి పరిస్థితి లేకుండా అన్ని సౌకర్యాలతో ఈ కైలాస భూమిని ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చామని అన్నారు.అంత్య క్రియలకు నూతన భవనంతో పాటు నాలుగు చట్రాలను ఏర్పాటు చేశామని,స్నానాలకు పూర్తి ఏర్పాట్లు చేసినట్లు, అలాగే అస్థికలను భద్ర పరిచేందుకు లాకర్లను కూడా సిద్ధం చేసినట్లు సత్యానందరావు వివరించారు. ఈ కైలాస భూమి అభివృద్ధి చేయడానికి సహకరించిన లైయిన్స్ క్లబ్ సభ్యులు నంబూరి రెడ్డయ్య,బాదం ఐ బ్యాంక్ నిర్వాహకులు బాదం బాలకృష్ణ మరియు దాతలకు ధన్యవాదాలు తెలియజేశారు.అలాగే ఎంపీ నిధులు ఇచ్చిన హరీష్ మధూర్ కు,నిధులు కేటాయించిన స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులకు సహకరించిన ప్రతి ఒక్కరికి ఎమ్మెల్యే సత్యానందరావు ధన్యవాదాలు తెలియజేశారు,ఎంపీ హరీష్ చేతుల మీదుగా కైలాస రథాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కంఠంశెట్టి శ్రీనివాస్,బూసి జయలక్ష్మి భాస్కరరావు,చిలువూరి సతీష్ రాజు,పాలూరి సత్యానందం,ముత్యాల బాబ్జీ,మిద్దే ఆదినారాయణ,ధరణాల రామకృష్ణ,కంఠంశెట్టి చంటి, అయినవిల్లి సత్తిబాబు గౌడ్,పల్లి శాంతి, బీర ఇస్సాక్ మరియు కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఇంటర్ ఫలితాల్లో ఎంపిఎస్ ప్రభంజనం

- పలువురు విద్యార్థులకు రాష్ట్ర స్థాయి ర్యాంక్ ల పంట



తొలి అడుగు దినపత్రిక, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా, ఏప్రిల్ 12 : రికార్డుల రారాజు ఎంపిఎస్ ఇంటర్ ఫలితాల్లో ప్రభంజనం సృష్టించి మరోసారి తన సత్తా చాటింది. ఇంటర్ సెకండియర్ ఎంపీసీ విద్యార్థిని చక్కా ఉమా సుప్రజ 989/1000 మార్కులతో రాష్ట్ర స్థాయిలో 4వ ర్యాంక్ సాధించగా, చిలుకూరి సాత్విక, మేడిత సత్య ప్రసన్న లు 987/1000 మార్కులతో రాష్ట్ర స్థాయిలో 6 వ ర్యాంక్, పాలచర్ల నాగ సాహితి, రాయుడు తులసీ శ్రీ దీక్షిత లు986/1000 మార్కులతో రాష్ట్ర స్థాయిలో 7 వ ర్యాంక్, సూతపల్లి శ్రీ పవన్ కృష్ణ, కంకటాల ఐశ్వర్య లు 985/1000 మార్కులతో రాష్ట్ర స్థాయిలో 8వ ర్యాంక్ సాధించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ దేవళ్ళ సాయి గంగాధర్ తెలిపారు. అలాగే ఇంటర్ మొదటి సంవత్సరం ఎంపీసీ గ్రూప్ ఫలితాల్లో పెంద్యాల శ్రీ వల్లి, కొండా లక్ష్మీ దేవిలు 464/470 మార్కులతో స్టేట్ 4 వ ర్యాంక్ సాధించగా, జోన్నపల్లి హేమంత్ వీర్ , నెల్లి జాస్మిన్, సబ్బిశెట్టి సీతా సంతోషి, కోడూరి సాయి శ్రీరామ శ్రవణ్ లు 463/470 మార్కులతో స్టేట్ 5 వ ర్యాంక్, బొల్లోజు అమృత శ్రీ వానేశ్వరి 462/470 మార్కులతో స్టేట్ 6 వ ర్యాంక్, సుంకర వేణు వర్ధన్, కోడి రాహుల్ కుమార్ లు 461 మార్కులు, గుమ్మెల్ల సాహిత్య సిరి, దంతు శ్రీ వల్లి జాహ్నవిలు 460 మార్కులు సాధించి తమ సత్తా చాటినట్లు చెప్పారు. ఉత్తమ ఫలితాలను సాధించిన విద్యార్థులను, ఇందుకు కారకులైన అధ్యాపక బృందాన్ని ఎంపీఎస్ విద్యా సంస్థల అధినేత, వీబీసీ న్యూస్ డైరెక్టర్ వల్లూరి చిన్నారావు అభినందించారు. ఈ సందర్భంగా విద్యార్థులను ప్రిన్సిపల్ దేవళ్ళ పుష్ప గుచ్చాలతో అభినందించారు.

# ఎర్త్ ఫౌండేషన్ క్రికెట్ టోర్నమెంట్ పోస్టర్ రిలీజ్ చేసిన జనగామ సి.ఐ. దామోదర్ రెడ్డి..




తొలిఅడుగు, జనగామ, ఏప్రిల్ 12 : జనగామ జిల్లాలో సే నో టు డ్రగ్స్ - సే నో టు బెట్టింగ్ నినాదంతో యువత చెడు మార్గంలో వెళ్లకూడదని ఎర్త్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించబోయే క్రికెట్ టోర్నమెంట్ పోస్టర్ ని జనగామ సిఐ దామోదర్ రెడ్డి ఈరోజు స్థానిక పోలీస్ స్టేషన్లో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సిఐ దామోదర్ రెడ్డి మాట్లాడుతూ జనగామ యువత బెట్టింగ్ యాప్ లలో అనవసరంగా డబ్బులు పెట్టి ప్రణాలమీదకు తెచ్చుకోవద్దని, కాలి సమయాన్ని శారీరక, మానసిక ఎదుగుదలకు ఉపయోగపడే క్రీడల్లో పాల్గొనాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎర్త్ ఫౌండేషన్ డైరెక్టర్ మంగళంపల్లి రాజు, స్కిల్స్ ప్రోగ్రాం కో ఆర్డినేటర్లు నరేష్, రాధిక పాల్గొన్నారు.

# అమ్మకు లేనేలేదు ఆదివారం..!

తొలి అడుగు : దినపత్రిక బీ మాతృమూర్తి కోసం ఒక అధ్యాపకుడు చెప్పిన మాటలు. పెనికేరు జయశంకర్ స్కూల్ యాజమాన్యం.
స్కూల్ మేనేజింగ్ డైరెక్టర్ : కోలాటి రాజు.

అమ్మకు లేదే ఆదివారము
ఏరోజు తగ్గని పని భారము
రేపు శెలవంటే పొద్దుపోయేంతవరకు ఆడుకుంటాము
తెల్లారి ఏడైనా గురక పెడుతుంటాము
వంట చిట్టా ముందు రోజే ఇచ్చేస్తాము
పోయ్య దగ్గర ఆమ్మ పని పెంచేస్తాము
ఆడుకోవడానికి మేము వెళ్ళిపోతాము
ఎండ గుయ్యిమన్నాక తిరిగొస్తాము
అమ్మకు లేదే ఆదివారము
ఏరోజు తగ్గని పని భారము
అలసటే లేనట్టు చిరునవ్వుల మా అమ్మ
కూర రుచులు అడిగి మురిసిపోయే మా అమ్మ
కొసరికొసరి వడ్డించే ప్రేమతో మా అమ్మ
ఆకరున తను తిని
అంట్లన్ని తోముకుని
సాగుతున్న అమ్మ పని
శెలవన్నది లేదని
ఇక మేము తెలుసుకొని
శెలవంటే అమ్మతోటే ఇక నుంచి



ఆదివారం ఆడుకోము ఇక నుంచి
సాయమైతె చేస్తాము శిరస్సు వంచి
ఆదివారమొస్తే అమ్మ వారము
అమ్మకు ప్రేమను పంచువారము..!

# ఇంటర్ ఫలితాల్లో.. ఏడి ప్రభంజనం..

**- జెడ్ పి పాఠశాల ప్లస్ విద్యార్థుల విజయభేరి...**

తొలి అడుగు దినపత్రిక, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా, ఏప్రిల్ 12 : ఇంటర్ ఫలితాల్లో ఏడిద ప్రభంజనం సృష్టించింది. గ్రామీణ ప్రాంతం పైగా ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఇలాంటి ఫలితాలు రావడం విశేషం. ఏడిద జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల ప్లస్ ఇంటర్ ఫలితాల్లో మరోసారి తన సత్తా చాటింది. ఇంటర్ సెకండియర్ ఎంపీసీ విద్యార్థిని కొమ్ము శైలజ 946 మార్కులతో ప్రధమ స్థానం సాధించగా ఫస్ట్ ఇయర్ బైపిసి లో పంతంగి రమ్యశ్రీ 433/440 మార్కులతో తమ సత్తా చాటారు. ఎంపీసీ ఫస్ట్ ఇయర్ ఫలితాలు 100% పాసయ్యారు. సెకండియర్ లో ఎంపీసీ లో 80% మంది విద్యార్థులు పాసయ్యారు. ఎంపీసీలో 908 మార్కులతో కోసూరు శాలిని ద్వితీయ స్థానం సాధించింది. జిల్లాలో హైస్కూల్ ప్లస్ ల ఏడిద జిల్లా పరిషత్ హై స్కూల్ ప్లస్ మంచి స్థానాన్ని సాధించడం పట్ల ప్రధానోపాధ్యాయులు ముంగర వెంకటరాజు విద్యార్థులను అభినందించారు. భవిష్యత్తులో విద్యార్థులు ఉన్నత శిఖరాలు చేరుకోవాలని ప్రధానోపాధ్యాయులు ఆకాంక్షించారు. ఫస్ట్ ఇయర్ బైపిసి లో ఎం. మేఘన 419 మార్కులతో ద్వితీయస్థాన%శీ% సాధించింది. గ్రామ పెద్దలు, ఉపాధ్యాయులు, అభినందించారు.



# గ్రామాలలో పశుసంవర్ధక శిబిరం




తొలి అడుగు, చిన్నకోడూరు, ఏప్రిల్ 12 : పి వి నరసింహారావు తెలంగాణ పశు వైద్య విశ్వవిద్యాలయం, పశు సంవర్ధక పాలిటెక్నిక్ కళాశాల, చంద్లపూర్ చిన్నకోడురూ వారి ఆధ్వర్యంలో, పశు సంవర్తక శాఖ వారి సహకారంతో మందపల్లి గ్రామంలో జాతీయ సేవా పథకంలో ఎన్ఎస్ఎస్ బాగంగా ప్రత్యేక వైద్య శిబిరం నిర్వహించడం జరిగింది. ఈ శిబిరంలో గ్రామములోని 2000 పైచిలుకు గొర్రెలు, మేకలకు ఉచితంగా పారుడు రోగం టీకాలు వేయడం జరిగింది. అలాగే గ్రామంలోని పశువులకు గర్భ కోశ వ్యాదుల నిర్ధారణ పరీక్షలు, చూడి పరీక్షలు, ఇతర పశువులకు వివిధ రకాల చికిత్సలు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ కొమ్ము రాజయ్య గారు, కుర్మ సంఘం రాష్ట్ర నాయకులు రాజ లింగం, గ్రామ గొల్ల కుర్మ సంఘం అధ్యక్షుడు తిరుపతి గారు, మాజీ ఉప సర్పంచ్ రాజ వెంకట్ రెడ్డి, వార్డు మెంబర్లు, గ్రామ తెరాస అధ్యక్షుడు కృష్ణ గారు, కళాశాల ప్రిన్సిపాల్ డా. పరశురాం ముఖ్య అతిధులుగా పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు ఇట్టి శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు మరియు రైతులు కళాశాల ద్వారా చేపట్టిన సేవా కార్యక్రమాన్ని అభినందించారు. కళాశాల ప్రిన్సిపాల్ జాతీయ సేవా పథకం గురించి వివరిస్తూ రైతులకు పశువులకు జీవాలకు వచ్చే వివిధ వ్యాధులు వాటి నివారణ చర్యలు మరియు యాజమాన్య పద్ధతులపై అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కళాశాల సిబ్బంది వంశీ, బాబు, స్వామి, విద్యార్థులు, రైతులు, పశు సంవర్తక శాఖ సిబ్బంది పాల్గొన్నారు.


# జై భీమ్ జై బాపు జై సంవిధానం అనే నినాదం రాజ్యాంగ పరిరక్షణ యాత్ర



తొలి అడుగు, చిన్నకోడూరు, ఏప్రిల్ 12 : భీమ్ జై బాపు జై సంవిధాన్ అనే నినాదంతో ప్రారంభమైన రాజ్యాంగ పరిరక్షణ యాత్ర 12వ రోజు పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ నియోజకవర్గం ఇంచార్జ్ పూజల హరికృష్ణ గార్ల ఆదేశాల మేరకు చిన్నకోడూరు మండల అధ్యక్షులు మీసం మహేందర్ ఆధ్వర్యంలో ఈరోజు చంద్లపూర్,రామంచ గ్రామాలలో విజయవంతంగా పూర్తి చేయడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నియోజకవర్గ ఇంచార్జ్ పూజల హరికృష్ణ, జిల్లా ప్రధాన కార్యదర్శి మహమ్మద్ షాబుద్దీన్ మండల కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# అడ్లూరి లక్ష్మణ్ కుమార్ గెలువాలని మొక్కి, మొక్కు తీర్చుకున్న కుసా వినోద్

తొలిఅడుగు, ధర్మపురి ప్రతినిది :- ఏప్రిల్ 12 : వెల్గటూర్ మండలం కిషన్ రావుపేట గ్రామానికి చెందిన కుసా వినోద్ గత ఎలక్షన్ లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ గెలువాలని, గెలుస్తే 11రోజులు హనుమాన్ దీక్ష తీసుకొని, అదేవిదంగా కిషన్ రావుపేట నుండి కొండగట్టు వరకు పాదయాత్ర సుమారు 70 కిలోమీటర్లు కాలి నడకన వెళ్తానని మొక్కున్నాడు ఆ మొక్కుఈరోజు తీర్చున్నాడు. ఆ ఆంజనేయస్వామి ఆశీస్సులు ఎల్లప్పుడూ మాపై, మా అన్న లక్ష్మణ్ కుమార్ పై ఉండాలని కోరుకుంటున్నాడు. వినోద్ ను కాంగ్రెస్ నాయకులు, పలువురు అభినందించారు.



తొలిఅడుగు
తెలుగు దిన పత్రిక

## రాజీవ్ యువజన వికాస్ యోజన పథకం గడువు మరోసారి పొడిగించాలి

**- 30వ వార్డు బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కేసరి మధుకర్ రావు**



తొలిఅడుగు, హుజురాబాద్, ఏప్రిల్ 12 : కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన రాజీవ్ యువ వికాస యోజన పథకం గడువును మరోమారు ఈ నెల ఏప్రిల్ 30వ తారీకు వరకు పొడగించాలని, అలాగే అర్హులైన ప్రతి ఒక్కరికి నూతన రేషన్ కార్డులు ఇవ్వాలని 30వ వార్డు బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కేసరి మధుకర్ రావు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ పథకం లో ప్రతి లబ్ధిదారునికి నాలుగు లక్షలు గరిష్టంగా యూనిట్ కు మంజూరు చేయాలని తెలిపారు. రాజీవ్ యువ వికాస యోజన పథకానికి అర్హులైన వారు దరఖాస్తు చేసుకోవాలంటే రేషన్ కార్డులు తప్పకుండా అడుగుతున్నారని, ఒకవేళ రేషన్ కార్డు లేనిచో ఆదాయ ధ్రువీకరణ పత్రం అడుగుతున్నారని, దీనితో దరఖాస్తు చేసుకునే వారికి చాలా ఇబ్బందులు గురికావాల్సి వస్తుందని ఆయన తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఈ పథకానికి ఏప్రిల్ 14వ తేదీ వరకు గడవు పెంచినప్పటికి తెలంగాణ రాష్ట్రంలో అన్ని మీసేవ, ఆన్ లైన్ కేంద్రాలలో గత మూడు రోజులుగా సర్వర్ పనిచేయక దరఖాస్తుదారులకు చాలా ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. మూడు రోజులు సర్వర్ రాకపోవడంతో దరఖాస్తు చేసుకోలేక దరఖాస్తుదారులు తీవ్ర అసౌకర్యాలకు గురికావాల్సి వస్తున్నదని, కాబట్టి తెలంగాణ ప్రభుత్వం మరోసారి ఈనెల ఏప్రిల్ 30 వరకు గడవు పొడిగించాలని, నూతన రేషన్ కార్డులు త్వరగా అర్హులకు అందించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

## మన భద్రాద్రి పత్రిక క్యాలెండర్ను ఆవిష్కరించిన వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్.!





తొలిఅడుగు, జూలూరుపాడు, న్యూస్,ఏప్రిల్ 12 : జూలూరుపాడు మండల కేంద్రంలోని జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన వైరా నియోజకవర్గ శాసనసభ సభ్యులు మాలోత్ రాందాస్ నాయక్, మరియు ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ ఈ కార్యక్రమం అనంతరం మన భద్రాద్రి పత్రిక క్యాలెండర్ను ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ మాట్లాడుతూ అనతి కాలంలోనే మన భద్రాద్రి న్యూస్ ప్రజలకు అధికారులకు చేరువైందని ప్రజలకు అధికారులకు మధ్య ఒక వారధిలా ఉంటూ ప్రజా సమస్యల పైన పోరాటం చేస్తూ ఉన్న మన భద్రాద్రి పత్రిక మూడు పువ్వులు ఆరు కాయలుగా కొనసాగాలంటూ కొనియాడారు. అదేవిధంగా మన భద్రాద్రి పత్రిక క్యాలెండర్ను ఎమ్మార్వో స్వాతి బిందు, ఆర్ఐ ఆదినారాయణ, సీఐ ఇంద్రసేనారెడ్డి, ఎస్ హెచ్ ఓ బాదావత్ రవి, ఎంపీడీవో కరుణాకర్ రెడ్డి, ఎంపీ ఓ తులసీరామ్, ఎంఈఓ జుంకీలాల్, మన భద్రాద్రి పత్రిక క్యాలెండర్ను ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జూలూరుపాడు మండల అధ్యక్షుడు మాలోత్ మంగీలాల్ నాయక్, దుద్దుకూరి మధుసూదన్ రావు, దొండపాటి వాసు,లేళ్ళ గోపాలరెడ్డి, వేల్పుల నరసింహారావు, బాదావత్ హరీష్ కుమార్, గోసు రామారావు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, మహిళా మండలి సభ్యులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## టీపీసీసీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సోషల్ మీడియా చైర్మన్ నవీన్ రాథోడ్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించిన కాంగ్రెస్ నాయకులు.!



తొలి అడుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఏప్రిల్ 12 : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వైరా నియోజకవర్గం జూలూరుపాడు మండల కేంద్రంలోని ఆర్యవైశ్య కళ్యాణ మండపం నందు ఈరోజు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా చైర్మెన్ మరియు యువజన కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు నవీన్ రాథోడ్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి, శాలువాతో ఘనంగా సత్కరించి నవీన్ రాథోడ్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన వైరా నియోజకవర్గ శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయక్ మరియు ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, జూలూరుపాడు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మాలోత్ మంగీలాల్ నాయక్, జై బాపు జై భీమ్ జై సంవిధాన్ జూలూరుపాడు మండల ఇన్చార్జి ఏనుగుల అర్జున్ రావు, ఖమ్మం జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య , జిల్లా ఓ బిసి సెల్ అధ్యక్షులు పుచ్చకాయల వీరభద్రం, పిసిసి మెంబర్ వడ్డే నారాయణ కాంగ్రెస్ నాయకులు ధరావత్ రాంబాబు, వెంగన్నపాలెం మాజీ ఎంపిటిసి దుద్దుకూరి మధుసూదన్ రావు , మండల ఓ బిసి సెల్ అధ్యక్షులు గోపు రామకృష్ణ గారు,మండల మహిళా అధ్యక్షురాలు గూగులోత్ ప్రియాంక నాయక్ , జిల్లా ఎస్టీ సెల్ కార్యదర్శి గూగుల్ శ్రీనివాసరావు , వాంకుడోత్ కిషన్ నాయక్, నున్నా రంగారావు ,లేళ్ళ గోపాల్ రెడ్డి, నరసింహారావు, హరి , ఆనగంటి లక్ష్మీ మరియు తదితరులు ఉన్నారు.

## కృష్ణ కాలనీలో చలివేంద్రం ఏర్పాటు

**- బాలవికాస స్వచ్ఛంద సేవా సంస్థ**



తొలిఅడుగు, హుజురాబాద్, ఏప్రిల్ 12 : జమ్మికుంట పట్టణంలోని కృష్ణ కాలనీలో శనివారం రోజున గుల్లి రమ-రాములు, మారేపల్లి లక్ష్మీ - దేవేందర్ల సౌజన్యంతో చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన యువజన కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పంజాల అజయ్ గౌడ్, 27వ వార్డు అధ్యక్షుడు దొడ్డే నవీన్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మైస మహేందర్లు మాట్లాడుతూ బాలవికాస ఆధ్వర్యంలో గత రెండు సంవత్సరాలుగా అనేక సేవా కార్యక్రమంలో భాగంగా బాటసారుల యొక్క దాహార్తి తీర్చేందుకు బాలవికాస సంస్థ మహిళలు ఈ చలివేంద్రాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయం అని అన్నారు. ఇలాంటి సేవాభావాన్ని ప్రతి ఒక్కరూ అలవర్చుకొని ఈ వేసవిలో పట్టణంలో వాడవాడకు చలివేంద్రాన్ని ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జమ్మికుంట సెంటర్ మేనేజర్ పబ్బు సులోచన, కోఆర్డినేటర్ కే సుమలత ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## మహనీయుల విగ్రహాల ఏర్పాటు శుభపరిణామం



తొలిఅడుగు, హుజురాబాద్, ఏప్రిల్ 12 : మహనీయుల విగ్రహాల ఏర్పాటు శుభపరిణామమని, భవిష్యత్ తరాలకు స్ఫూర్తిదాయకమని కాంగ్రెస్ హుజురాబాద్ నియోజకవర్గ ఇన్చార్జి వొడితల ప్రణవ్ బాబు అభిప్రాయపడ్డారు. హుజురాబాద్కు చెందిన పీవీ సేవా సమితి, అలయన్స్ క్లబ్ ప్రతినిధులు శనివారం హైదరాబాదులోని ఆయన నివాసంలో కలిశారు. అనంతరం హుజరాబాద్ లోని సైదాపూర్ %ళ% రోడ్డు వద్ద దివంగత ప్రధాని పీవీ నరసింహారావు విగ్రహ ఏర్పాటుపై ఆయనకు వినతి అందజేశారు. ఈ సందర్భంగా ప్రణవ్ బాబు మాట్లాడుతూ.. సమాజానికి గొప్ప సేవలందించిన మహానేతల్లో పీవీ ముందుండారన్నారు. ఆయన తీసుకువచ్చిన ఆర్థిక సంస్కరణలు దేశ అభివృద్ధికి దోహదపడ్డాయని గుర్తుచేశారు. మహనీయుల విగ్రహాలు భవిష్యత్ తరాలకు మార్గదర్శకంగా నిలుస్తాయన్నారు. విగ్రహ ఏర్పాటుకు పూర్తి మద్దతు అందిస్తామన్నారు. ఈ మేరకు ముందుకొచ్చిన సంస్థలను అభినందించారు. పీవీ సేవా సమితి అధ్యక్షుడు తూము వెంకట్రెడ్డి మాట్లాడుతూ.. వచ్చే పీవీ జయంతి నాటికి విగ్రహ ఏర్పాటును పూర్తి చేసి అభిమానుల సమక్షంలో ఆవిష్కరించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకుడు తోట రాజేంద్రప్రసాద్, అలయన్స్ క్లబ్ అధ్యక్షుడు బి.మనోజ్ పాల్గొన్నారు.

## మంత్రి పొన్నం ప్రభాకర్ కు ఫోటోను బహుకరించిన చేనేత పద్మ సమైక్య రాష్ట్ర ఉపాధ్యక్షుడు సిలివేరి శ్రీకాంత్



తొలిఅడుగు, హుజురాబాద్, ఏప్రిల్ 12 : జమ్మికుంట పట్టణానికి చెందిన తెలంగాణ రాష్ట్ర పద్మ సమైక్య ఉపాధ్యక్షులు సిలివేరి శ్రీకాంత్ శనివారం రోజున రాష్ట్ర బీసీ మరియు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ను హైదరాబాద్ మినిస్టర్ క్వార్టర్స్ లో మర్యాదపూర్వకంగా కలిసి ఫోటోను బహుకరించారు అనంతరం తెలంగాణ రాష్ట్ర పద్మ సమైక్య రాష్ట్ర ఉపాధ్యక్షులు సిలివేరి శ్రీకాంత్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో పద్మశాలీలు ఎదుర్కొంటున్న సమస్యలను మంత్రి పొన్నం ప్రభాకర్ దృష్టికి తీసుకువెళ్లగా సానుకూలంగా స్పందించిన మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం పద్మశాలీలు సంక్షేమం కోసం విశేష కృషి చేస్తుందని అన్నారు ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర పద్మ సమైక్య యువజన విభాగం నాయకులు పరిమళ కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

# మృతుని కుటుంబాన్ని పరామర్శించిన తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఎస్సీ ఎస్టీ అట్రాసిట్ చైర్మెన్ తిప్పారపు సంపత్



తొలిఅడుగు, హుజురాబాద్, ఏప్రిల్ 12 : జమ్మికుంట మండలం నాగారం గ్రామానికి చెందిన సముద్రాల శంకరయ్య ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా విషయం తెలుసుకున్న తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఎస్సీ ఎస్టీ అట్రాసిట్ చైర్మెన్ తిప్పారపు సంపత్ శనివారం రోజున పరామర్శించి మృతికి గల కారణాలను అడిగి తెలుసుకుని తన ప్రగాఢ సానుభూతి తెలియజేసి మృతుని కుటుంబానికి 50 కిలోల బియ్యం అందజేసి వారి కుటుంబానికి తను అండగా ఉంటానని భరోసా ఇచ్చారు ఈ కార్యక్రమంలో జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మెన్ పుల్లూరి స్వప్న సదానందం యువజన కాంగ్రెస్ హుజురాబాద్ నియోజకవర్గం అధ్యక్షులు చల్లూరి రాహుల్ వెంకటేశ్వర పల్లి మాజీ సర్పంచ్ బోయిని రాజ్ కుమార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అంబాల రాజు మాసాడి కిషన్ రావు నాగారం వావిలాల కాంగ్రెస్ కమిటీ గ్రామ శాఖ అధ్యక్షులు బుర్ర కుమార్ వానరాశి జాన్ నాగారం ఉపసర్పంచి ప్రదీప్ యువజన కాంగ్రెస్ నాయకులు మహమ్మద్ సందాని తదితరులు పాల్గొన్నారు.

# పాడి కౌశిక్ రెడ్డి పార్టీ నాయకులతో కలిసి సభ ప్రచార పోస్టర్‌ను ఆవిష్కరణ

తొలిఅడుగు, హుజురాబాద్, ఏప్రిల్ 12 : ఏప్రిల్ 27న వరంగల్ ఎల్కతుర్తిలో గ్రాండ్‌గా జరగనున్న భారత రాష్ట్ర సమితి (%దీ=ాా%) రజతోత్సవ సభ సందర్భంగా, హుజురాబాద్ శాసనసభ్యులు పాడి కౌశిక్ రెడ్డి పార్టీ నాయకులతో కలిసి సభ ప్రచార పోస్టర్‌ను ఘనంగా ఆవిష్కరించారు. అనంతరం హుజురాబాద్ పట్టణంలోని ముఖ్య కూడళ్లలో గోడలపై పోస్టర్లను అంటించి, వరంగల్ సభ అపూర్వ విజయాన్ని సాధించాల్సిన లక్ష్యంతో కార్యకర్తల్లో ఉత్సాహాన్ని నింపారు



# జమ్మికుంట పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు సుంకరి రమేష్ ఆధ్వర్యంలో జై బాపూ, జై భీమ్ జై సంవిదాన్ రాజ్యాంగం పరిరక్షణ 10 రోజు పాదయాత్ర



తొలిఅడుగు, హుజురాబాద్, ఏప్రిల్ 12 : ఏఐసీసీ, టీపీసీసీ, పిలుపు మేరకు హుజురాబాద్ నియోజకవర్గ ఇంచార్జ్ వొడితల ప్రణవ్ గారి దిశా నిర్దేశంతో రాష్ట్రీయ రాజ్యంగ పరిరక్షణ యాత్ర,09.10.11.12, వార్డులలో జమ్మికుంట పట్టణ అధ్యక్షులు, సుంకరి రమేష్ ఆధ్వర్యంలో చేపట్టడం జరిగింది ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మనం ప్రజాస్వామ్యం లో స్వేచ్చగా , వాక్ స్వాతంత్రంను ప్రజాస్వామిక హక్కులో రాజ్యాంగం ఉంది కాబట్టే స్వేచ్ఛగా బతకగులుగుతున్నం స్వాతంత్ర్యం తెచ్చిన మహాత్మా గాంధీ గారిని , పేద ప్రజలకు అండగా ఉండే రాజ్యాంగం రాసిన అంబేద్కర్ గారిని మార్చేసి ప్రజాస్వామ్యం లేదు నియంతృత్వంగా గత 10 సంవత్సరాలుగా బీజేపీ పాలిస్తుంది..

స్వాతంత్ర్యం కోసం పోరాడిన పార్టీ కాంగ్రెస్మనకు ఆనాడు స్వాతంత్ర్య ఉద్యమం లో పాల్గొనే అవకాశం లేదురాజ్యాంగాన్ని రచించిన నాడు దానిని ఇన్ని సంవత్సరాలు గా అనేక విధాలుగా అనుభవిస్తున్నాం..రాజ్యాంగానికి ప్రమాదం ఏర్పడినప్పుడు దేశంలోని ప్రతి పౌరుడు రాజ్యాంగాన్ని కాపాడుకునే బాధ్యత రాజ్యాంగ పోరాటంలో భాగస్వామ్యం అయ్యే అవకాశం మళ్ళీ వచ్చిందిప్రతి వ్యక్తి రాజ్యాంగ పరిరక్షణకు ముందుకు రావాలి అని పిలుపునిచ్చారు ఇ కార్యక్రమంలో పొనగంటి మల్లయ్య , పట్టాన మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు పుదారి రేణుక శివకుమార్ గౌడ్, సాయిని రవి కుమార్ , సదానందం , పొనగంటి రాము , వీరన్న , గడ్డం దీక్షిత్ మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులూ యుత్ కాంగ్రెస్ నాయకులూ

కార్యకర్తలు పాల్గొన్నారు .

# ఇందిరమ్మ ఇళ్ల పంపిణి ఇప్పట్లో లేనట్లేనా.!



తొలి అడుగు, జూలూరుపాడు, ఏప్రిల్ 12 : కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం కోసం ఐదు లక్షలు వరకు ఇస్తామని ఆర్థిక సహాయం చేస్తామని ప్రజలకుచేసిన వాగ్దానాలు మరచి పోయిందని గిరిజన సంఘం భద్రాద్రి జిల్లా నాయకులు భానోత్ మధు విమర్శించారు ఇందిరమ్మ రాజ్యం లో పేదవాళ్ళు ఉండకూడదు ప్రజాపాలన లో పేదలందరికి ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం చేయడమే ప్రభుత్వం యొక్క లక్ష్యం అని చెప్పుకుంటూ వచ్చిన కాంగ్రెస్ సంవత్సర్మన్నారా కాలం ఐనా కానీ అమలు చేసే దిశగా అడుగులు వేయక పోవడం ప్రజలను మోసం చేయడమే అని అన్నారు ఇళ్లకు సంబందించి న సర్వేలు నాలుగు ఐదు సార్లు చేశారు నియోజక వర్గానికి 3500ఇల్లు అన్నారు కానీ ఇప్పటివరకు ఎన్ని ఇల్లులు ఇచ్చారో ప్రజలకు సమాధానం చెప్పాలని ప్రశ్నించ్చారు, గ్రామాల్లో ఇందిరమ్మ గ్రామ కమిటీలు వేసి వారి ద్వారా నే అర్హులను ఎంపిక చేస్తాం అని చెప్పారు కానీ ఆయా కమిటీ లు కాంగ్రెస్ గ్రామ కామిటీలుగా ఉన్నాయని ఏద్దేవా చేశారు జనవరి 26నుండి అర్హులైన వారందయికి ఇష్టము అని చెప్పి తుతూ మంత్రంగా గ్రమసభ లు నిర్వహించి చేతులు దులుపుకున్నారని విమర్శించారు మళ్ళీ మండలానికి ఒక గ్రామాన్ని పైలెట్ ప్రాజెక్టు కింద గుర్తించి మండలం లోని అన్ని గ్రామాలను మర్చిపోవడం చాలా దారుణం అన్నారు అదేవిదంగా అర్హులైన వారికీ కాకుండా కాంగ్రెస్ నాయకుల జేబులు నింపే పథకం ల అని పిస్తుంది అని అనుమానం వ్యక్తం చేశారు గతంలో ని బీఆర్ఎస్ ప్రభుత్వం కూడా అదే మాదిరి గా వారి కార్యకర్తల పథకాలుగా చేసి ప్రభుత్వన్నే కోల్పోయిన సంగతి గుర్తు పెట్టుకోవాలని అన్నారు కాబట్టి రాజకీయ జోక్యం లేకుండా నిజమైన అర్హులను గుర్తించి ఇల్లు వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు అదే కాకుండా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల పథకం ల మారితే భవిష్యత్ లో కాంగ్రెస్ భారీ స్థాయి మూల్యం చెల్లించు కోవాల్సి వస్తుందని అన్నారు

# మివి నుంచి ఏఐ బడ్స్

తొలిఅడుగు, కృత్రిమ మేధ (ఏఐ) కొత్త పుంతలు తొక్కుతోంది. రోజువారీ జీవితాన్ని మరింత సులభం చేస్తోంది. హైదరాబాద్ కేంద్రంగా పనిచేసే కన్స్యూమర్ ఎలక్ట్రానిక్స్ స్టార్టప్ కంపెనీ 'మివి' అభివృద్ధి చేసిన ఏఐ ఆధారిత వాయిస్ టూల్ సంచలనం సృష్టిస్తోంది. ఈ టూల్ ఆధారంగా కంపెనీ ఇప్పటికే ఏఐ ఇయర్ బడ్స్‌ను అభివృద్ధి చేసింది. ఈ ఏడాది జూన్‌లో ఈ బడ్స్ మార్కెట్లోకి విడుదల కానున్నాయి. వీటి ధర కూడా అందరికీ అందుబాటులో ఉండేలా రూ.10,000 కంటే తక్కువగానే నిర్ణయించనున్నట్టు కంపెనీ సహ వ్యవస్థాపకులు, సీఎంఓ మిధుల దేవభక్తుని చెప్పారు. ఈ ఏఐ బడ్స్‌ను చెవిలో పెట్టుకుని తోటి మనిషితో మాట్లాడినట్టు మాట్లాడి మన ప్రశ్నలు, సందేహాలు అన్నిటికీ సమాధానాలు రాబట్టుకోవచ్చు. అది కూడా మనకు బాగా సన్నిహితులైన వ్యక్తులతో మాట్లాడుతున్న అనుభూతితో. ఏ వంటకం ఎలా ప్రిపేర్ చేయాలనే విషయం మొదలుకుని, తాజా వార్తల వరకు చక్కటి స్వరంతో అప్పటికప్పుడు అప్‌డేట్ చేయడం ఈ టూల్ ప్రత్యేకత. కన్స్యూమర్ ఎలక్ట్రానిక్స్‌కు సంబంధించినంత వరకు ప్రపంచంలో ఇదే తొలి వాయిస్ ఆధారిత ఏఐ ఉత్పత్తి. 'మివి ఏఐ' ద్వారా మేము కేవలం ఒక ఉత్పత్తిని మాత్రమే మార్కెట్లోకి విడుదల చేయడం లేదు. మానవ–ఏఐ సంభాషణ భవిష్యత్‌ను మేము నిర్వచించబోతున్నాం. ఇది అంతర్జాతీయ సృజనాత్మకతను సమూలంగా మార్చివేస్తుంది. ఈ ప్రయాణంలో మివి ఏఐ బడ్స్ తొలి అడుగు మాత్రమే' అని మిధుల అన్నారు. తొలుత ఇంగ్లీషులో మాత్రమే ఈ ఏఐ బడ్స్ లభిస్తాయి. త్వరలో దీన్ని అన్ని భారతీయ భాషలకు విస్తరింప చేస్తారు. ముందు మివి వెబ్‌సైట్ ద్వారా, తర్వాత మిగతా ప్లాట్‌ఫామ్స్ ద్వారా ఈ బడ్స్ విక్రయిస్తారు. కాగా, హైదరాబాద్ సమీపంలో ఏర్పాటు చేస్తున్న తమ ప్లాంట్‌లో ఈ ఏడాది జూన్ కల్లా ఉత్పత్తి ప్రారంభమవుతుందని మిధుల చెప్పారు.